వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 24, ఏప్రిల్ 2026 16 పేజీలు



# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

జిల్లా ఎస్పీ సుధీర్ రామనాద్ కేకన్

గూడెపోల్ల గోడు విన్న పోలీస్ బాస్

గొత్తి కోయగూడెం సమస్యల పరిష్కారానికి ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ హామీ

చెట్ల నరికివేతకు దూరంగా ఉండాలని సూచన

విద్యార్థులకు పుస్తకాలు పెన్నుల పంపిణీ

గిరిజనులతో భోజనం చేసిన ఎస్పి

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త, ఏప్రిల్ 23:

2లో...

# ఆత్మ చేసిన.. రిజిస్ట్రేషన్?



దశాబ్దకాలం క్రితం చనిపోయిన వ్యక్తిపేరిట ఉన్నస్థలం అక్రమ బదలాయింపు

జనగామ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సిబ్బంది బరితెగింపు..!

మరణించిన వ్యక్తిపేరిట ఆస్తి బదిలీ..!!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓ ఆత్మచేసిన రిజిస్ట్రేషన్ చర్చనీయాంశమైంది. దశాబ్దకాలం క్రితం చనిపోయిన వ్యక్తిపేరిట ఉన్న స్థలం అక్రమ బదలాయింపు జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. "రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా..?" అన్న సామెతను జనగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది తమదైన శైలిలో మార్చేశారు. అక్కడ "డబ్బులు ఇస్తే.. మరణించిన వ్యక్తిని కూడా బతికించి రిజిస్ట్రేషన్ చేయించవచ్చు" అన్న చందంగా వ్యవహారం నడుస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు పదేళ్లక్రితం కన్నుమూసిన వ్యక్తిని రికార్డుల్లో మళ్లీ బ్రతికించి లక్షలాది రూపాయల విలువైన ఆస్తిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన భారీ కుంభకోణం ఇప్పుడు స్థానికంగా కలకలం రేపుతోంది..

2 లో..

# నర్సంపేటలో.. ఉద్రిక్తత





ఆర్టీసి డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి?

**నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** ఆర్టీసి కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా డ్రైవర్ శంకర్‌గౌడ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో గురువారం నర్సంపేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమస్యల పరిష్కారం కోసం రెండురోజులుగా ఆర్టీసి కార్మికులు నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం కార్మికులు డిపో మేయిన్‌గేట్ వద్ద ధర్నా చేస్తున్న క్రమంలో అధికారులు బలవంతంగా బస్సులు నడుపాలనే ప్రయత్నం చేసే క్రమంలో కార్మికులకు, అధికారులకు మధ్య కొంత సేపు వివాదం నెలకొంది. ఈ క్రమంలో అధికారులు బలవంతంగా కొన్ని బస్సులను నడిపించడంతో అక్కడే బైఠాయించిన కార్మికులు ఆర్టీసి డీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. డిపో గేటు వద్దనే బైఠాయించిన కార్మికులు వంటా వార్పు చేసుకొని అక్కడే బైఠాయించారు.

2 లో..

# విగ్రహం ఎ(నె)త్తిన కులం

శివాజీ విగ్రహం కోసం ఉత్కంఠ

రెండుగా చీలిన ఊరు జనం

శివాజీ సాక్షిగా కులాల పోరు

బలబలలతో భగ్గుమంటున్న యువత

భయాందోళనలో బొల్లికుంట గ్రామం

ఉన్నత అధికారులు, పోలీసుల రంగ ప్రవేశం

**వరంగల్ సిటి ఏప్రిల్23 ప్రభాతవార్త** ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన వివాదం తారా స్థాయికి చేరింది. విగ్రహం కోసం ఊరు జనం రెండు వర్గాలుగా విడిపోయారు. గత కొద్ది రోజులుగా విగ్రహ కోసం నువ్వ నేనా అంటూ యువత బలాబలాలకు పోతున్నారు. దానితో ఊరు లో భయాందోళన వాతావరణం నెలకొంది. విగ్రహం గొడవ ముదిరి ఊరి లో రెండు కులాల మధ్య వివాదంగా మారింది. విగ్రహం మాట ఎత్తిన నాటి నుండి నెత్తిన కులాలు అంటకట్టుకుంటూ లెక్కలకు పోసాగారు. అంతటి తో ఆగకుండా కులం, మతం అంటు మరింత ఆజ్యం పోశారు. ఇలా మెల్లమెల్లగా విగ్రహ మాటున రాజుకుంటున్న కులాల వివాదం, వివిధ ప్రాంతాల జనాలు చేరుకునే స్థాయికి



2వ పేజీలో...

## ఆత్మచేసిన రిజిస్ట్రేషన్..!?

### మొదటి పేజీ తరువాయి..

**2014లో మృతి.. 2025లో సంతకం..!?**

టీఎన్‌జీఓస్ కాలనీలోని ప్లాట్‌నెంబర్ 85 యజమాని 2014లో మరణించారు. ఐతే విస్తుపోయే నిజం ఏమిటంటే.. సదరు మరణించిన వ్యక్తి పేరిట 09-09-2025న రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందంటే మనిషి మరణించిన 11ఏళ్ల తరువాత రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రత్యక్షమై సంతకం(వేలిముద్ర) వేశారన్నమాట..!

**- నకిలీ ఆధార్‌తో బట్టబయలైన భాగోతం..:**

ఈ అక్రమ లావాదేవీలో వాడిన నకిలీ పత్రాలు అధికారుల నిర్లక్ష్యాన్ని లేదా కుమ్మక్కును స్పష్టంగా సూచిస్తున్నాయి.

**- " వయస్సు " లో మాయాజాలం..:**

2000 సంవత్సరంలో ప్లాట్ కొనుగోలు చేసినప్పుడు సదరు వ్యక్తి వయస్సు 47సంవత్సరాలు. కాగా, అదే వ్యక్తిని 2025లో జరిగిన రిజిస్ట్రేషన్‌లో చూపిస్తూ వయస్సును 44సంవత్సరాలుగా పేర్కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఐతే పాతికేళ్ల తరువాత వయసు పెరగాల్సింది పోయి తగ్గడం... నకిలీ ఆధార్ కార్డులతో జరిగిన ఈ మోసాన్ని వేలెత్తి చూపుతోంది.

**- శరవేగంగా చేతులు మారిన ప్లాట్..:**

అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత ఈ ప్లాట్‌ను చట్టబద్ధం చేసుకునేందుకు వరుస లావాదేవీలు జరిపినట్లు తెలుస్తోంది.

1. భారత చంద్రయ్య (అసలు యజమాని -2000సం.)
2. గౌరుగళ్ళ యాకయ్య (09-09-2025న అక్రమ బదిలీ)
3. గోగుల తిరుపతి (10-11-2025)
4. రాజేందర్ (31-03-2026)

సంవత్సరంలో ఇంత తక్కువ కాలంలో వరుసగా సదరుప్లాట్ క్రయవిక్రయాలు జరగడం వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

**- రిజిస్ట్రేషన్ కార్యాలయంలో " రేట్లు ఫిక్స్ "..!**

"డబ్బులు ఇస్తే రూల్స్ లేవు" అన్న ప్రచారం జనగామ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జోరుగా సాగుతోందనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. ఇక్కడ ప్రతీపనికి ఒక రేటు ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నెట్ సెంటర్లు, డాక్యుమెంట్ రైటర్లు, కార్యాలయ సిబ్బంది ఒక సిండికేట్‌గా ఏర్పడి నకిలీపత్రాలను సృష్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**- కొసమెరుపు..:**

సబ్ రిజిస్ట్రార్ స్థాయి అధికారికి తెలియకుండా ఇంతపెద్ద స్థాయిలో నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ జరగడం అసంభవమనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

**- ప్రజల డిమాండ్..:**

ఈఘటన వెలుగులోకి రావడంతో ప్లాట్ యజమానులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. విలువైన ఆస్తులపై కన్నేసి, చనిపోయిన వారిపేరిట కూడా మోసాలకు పాల్పడుతున్న ఈ "ముఠా"పై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులను, మధ్యవర్తులను కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విగ్రహం ఎ(నె)త్తిన కులం..

### మొదటి పేజీ తరువాయి..

చేరింది. బిజెపి,అర్ ఎస్ ఎస్,బజరంగ్ దళ్ కార్యకర్తలు ఒకవైపు, అంబేద్కర్,జ్యోతి రావు పూలే వాదులు మరోవైపు రోడ్డు పైన బైఠాయించారు. దానితో బొల్లి కుంట గ్రామం లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఉన్నతాధికారులు,పోలిసులు రంగ ప్రవేశం చేసి అదుపు చేసే పని లో పడ్డారు.భయాందోళన బొల్లికుంభిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామం లో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన వలన గ్రామంలో రెండు వర్గాలు గా చీలిపోయారని అన్నారు. దానితో గత కొద్ది రోజులుగా ఊరు లో క్షణం క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. గొడవ కాస్తా కుల సమస్యలుగా మారడం తో మరింత జటిలం గా తయారైయ్యాని అన్నారు. అంబేడ్కర్ కమిటీ వారు శివాజీ విగ్రహం వేరే కూడలి లో ఏర్పాటు చేయాలని సూచించారు.శివాజీ విగ్రహం అడ్డుకోవడం సరైంది కాదని,ఛత్రపతి శివాజీ గొప్ప వ్యక్తి అని,భావితరాలకు అతని చరిత్ర తెలిసే ఉద్దేశం తో విగ్రహ ఏర్పాటు కు పూనుకున్నామని బిజెపి పార్టీ వారు,హిందు వాదులు తమ వాదాన్ని తెలిపారు. దానితో ఇరు వర్గాలు గొడవలకు పోయి కుల,మత రాజకీయాలకు తెర లేపారని వినిపిస్తున్న మాట.ఊరు రెండు వర్గాలు,కులాలుగా వీడి పోవడం తో భయాందోళన వాతావరణం నెలకొందని పలువురు అభిప్రాయం.విగ్రహ ప్రతిష్టాపన కు వ్యతిరేకం కాదు.వజ్రయ్యత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కు మేము వ్యతిరేకం కాదని అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు పసునూరి వజ్రయ్య అన్నారు.శివాజీ అంటే మాకు గౌరవం ఉందని తెలిపారు.కాని రాబోయే రోజుల్లో మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నందున వేరే చోట శివాజీ విగ్రహం పెట్టాలని అన్నారు. అందుకు అన్ని విధాల సహకారం అందిస్తున్నామని తెలిపారు.కావాలనే వారు ఊరు ను తప్పు తోవ పట్టించి అల్లర్లకు ఆజ్యం పోసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.కాని మేము మాత్రం చట్ట ప్రకారం నడుచుకుంటున్నామని,వారు ఏలాంటి పర్మిషన్ లేకుండా విగ్రహ ఏర్పాటు చేయడం కరెక్ట్ కాదన్నారు.విగ్రహ ఏర్పాటు కు కనీస నియమాలు పాటించకుంటే అడ్డుకుంటామని తెలిపారు.భావితరాల కోసం శివాజీ విగ్రహం ఏర్పాటు.దేవేందర్ రెడ్డిబొల్లికుంట గ్రామం లో భావితరాల కోసం ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కావాలనే కొంత మంది అంబేద్కర్ పేరు చెప్పి అడ్డు పడుతున్నారని తెలిపారు.అంబేద్కర్ అందరి వాడు.అలాగే శివాజీ విగ్రహం కూడా అవసరం అని అన్నారు.విగ్రహ ప్రతిష్టాపన జరిగినంక సమస్యలు సృష్టించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నమని తెలిపారు.అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ తల్లి లో విగ్రహం ఉంటే లేని అభ్యంతరం,శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తే ఎందుకు అభ్యంతరం తెలుపుతున్నారని ప్రశ్నించారు.అధికారుల రంగ ప్రవేశంగత కొద్ది రోజులుగా శివాజీ విగ్రహం ఏర్పాటు విషయం లో బొల్లి కుంట గ్రామం లో నెలకొన్న ఉత్కంఠ వాతావరణం పై అధికారులు వరంగల్ ఆర్డీవో టి సుమ, మామునూరు ఏసిపి వెంకటేష్,ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, పలువురు సిఐ,ఎస్సై లు చేరుకొని అదుపులోకి తీసుకున్నారు.కలెక్టర్ ఆధ్వర్యం లో కమిటీ వేసి పరిష్కారం చూపుతామని అన్నారు.అనవసర గొడవలకు దారి తీసే ప్రయత్నం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నర్సంపేటలో ఉద్రిక్తత

### మొదటి పేజీ తరువాయి..

సుమారు 3గంటల ప్రాంతంలో శంకర్‌గౌడ్ అనే డ్రైవర్ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకోవడంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తతగా మారడంతో తోటి కార్మికులు సైతం హవాక్కయి మంటలు ఆర్పి శంకర్‌గౌడ్‌ను రక్షించారు. సుమారు 70 నుంచి 80 శాతం కాలిన శంకర్‌గౌడ్‌ను రక్షించడం కోసం కార్మికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించారు. వరంగల్‌లో ఆస్పత్రినందు వైద్య సేవలు అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ ఆస్పత్రికితరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు సమాచారం. అతడి మృతదేహాన్ని కంచన్‌బాగ్ డీఆర్‌డీఓలో ఉంచినట్లు సమాచారం. తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె శంకర్‌గౌడ్ మృతితో మరింత తీవ్రతరం అయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా నేడు కార్మిక సంఘాలతో ఐదుగురు మంత్రుల కమిటీ చర్చిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే అందుకు కార్మికులు సిద్ధంగా ఉంటారా మరేదయినా కార్యాచరణ ప్రకటిస్తారా అనేది సందిగ్ధంగామారింది. నర్సంపేట పట్టణానికి చెందిన శంకర్‌గౌడ్ గత కొంత కాలంగా నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. శంకర్‌గౌడ్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందనే మనస్థాపం చెందిన ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు తోటి కార్మికులు తెలిపారు. దీంతో ఆర్టీసీ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో నర్సంపేటలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా శంకర్‌గౌడ్ ఆత్మహత్యపై పలు రాజకీయ పార్టీలు, పలు సంఘాల బాధ్యులు, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. శంకర్‌గౌడ్ ఆత్మహత్య యత్నం బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా బాధ్యుడు డ్యాగల శ్రీనివాస్, ఎంఎల్ పార్టీ నాయకుడు మోడెం మల్లేశం, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు బోడ అనిల్‌నాయక్‌లు డిమాండ్ చేశారు.

## నర్సంపేట ఎస్ఐ సస్పెండ్

**నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

నర్సంపేట ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న రవికుమార్‌ను సస్పెండ్ చేయడంతో నర్సంపేటలో కలకలం రేగింది. నర్సంపేట ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ పలు కేసులలో తప్పుడు రిపోర్టులతో పాటు పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులను ఇబ్బంది పెట్టేవాడని పోలీసుల విచారణ తేలడంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నర్సంపేటలో విధుల్లో చేరినప్పటి నుంచి ఎస్ఐ రవికుమార్ వివాదస్పదుడుగానే ఉన్నాడని పలు కేసులలో బాధితులను డబ్బుల కోసం ఇబ్బంది పెట్టేవాడని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆయన ప్రవర్తన తీరుపై విచారణ చేపట్టిన అధికారులు సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 23:**



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లోని మచ్చాపూర్ జీకే గుంపును జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ సందర్శించి గొత్తికోయ గిరిజనులతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా గిరిజనులు వర్షాకాలంలో వాగులు పొంగి పొర్లడంతో రాకపోకలు నిలిచిపోతున్నా యని, వంతెన నిర్మాణం అవసరమని కోరారు. తాగు నీరు, విద్యుత్, రహదారులు వంటి మౌలిక వస తుల సమస్యలను కూడా జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ కి వివరించారు.ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అడవుల్లో చెట్ల నరికివేతకు దూరంగా ఉండాలని, ఇతర ప్రాంతాల నుంచి అనుమానాస్పద వ్యక్తుల ను గుంపులోకి రానివ్వకూడదని సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గిరిజనుల పిల్లలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని, పాఠశాలల్లో డ్రాప్‌అవుట్లు లేకుండా చూడాలని సూచించారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, నీటి సీసాలు పంపిణీ చేసి,గిరిజనులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, సీఐ పస్రా దయాకర్, ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎస్ఐలు తాజు ద్దీన్, అంజనేయులు,గొత్తికోయ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ మాధురి రాజు వెంటనే రాజీనామా చేయాలి



**నల్లబెల్లి,ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ మద్దతుతో సర్పంచ్‌గా గెలిచిన రంగాపురం సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజు వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలని ఆ గ్రామ బిజెపి శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం నిరసన సమావేశ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలకు ముందు బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మాధురి రాజు ఎన్నికల బరిలో దిగి గెలుపొందిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటన్నారు. సర్పంచ్ దంపతుల గెలుపు కోసం గ్రామ పార్టీ శ్రేణులు అహర్నిశలు శ్రమించినప్పటికీ తమ స్వార్థ రాజకీయాల కోసం పార్టీ ఫిరాయింపు చర్యలు చేపట్టడం బాధాకరమన్నారు. సర్పంచి దంపతులతో పాటు కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం ఆత్మాభిమానం ఉన్న వెంటనే సర్పంచి దంపతులచే రాజీనామా చేయించి మళ్లీ ఎన్నికల బరిలో పోటీకి దిగాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులకు పార్టీ ఫిరాయింపుల కార్యక్రమం మీద ఉన్నంత శ్రద్ధ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో లేదని వారు దుయ్యబట్టారు. ఇలాంటి కార్యక్రమాల కంటే ప్రజా సమస్యలు పరిష్కారంతోపాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుపరిచేందుకు దృష్టి పెడితే బాగుంటుందని బిజెపి నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుర్రపు నరేష్ కుమార్, ఓబీసీ మండల మర్చే అధ్యక్షుడు ముల్క రాజేష్, గ్రామ బూతు అధ్యక్షుడు బల్ల రాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మంచాల సోహన్, కార్యదర్శి రాపర్తి అనిల్, ఉపాధ్యక్షుడు మార్త నరేందర్, ఏడవ వార్డు సభ్యుడు జోగు ప్రభాకర్, నాయకులు మార్త రామ్మూర్తి, ఎర్రబెల్లి నవీన్, శనిగరం అన్వేష్, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటికల నెరవేర్చడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం



**నల్లబెల్లి,ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

ఉండడానికి ఇల్లు లేని ప్రతి పేదవాడి సొంత ఇంటి కలలను నిజం చేయడమే ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మేడపల్లి శివారు లక్ష్మీతండా గ్రామానికి చెందిన భూక్య అనూష నాగేందర్ దంపతులకు ఇటీవల ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు కాగా ఆ అనుమతి పత్రాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము అందజేశారు. అనంతరం గృహ నిర్మాణానికి సంబంధించిన ముగ్గు పోశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు కనీస అవసరాలను గుర్తించి ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయన తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీలకు రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి పంచాయతీ కార్యదర్శి ఉల్లంగుల అనిల్, కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు వంగర వెంకన్న, ఎన్ ఎస్‌యుఐ నల్లబెల్లి మండల అధ్యక్షులు మంద చింటూ, సీనియర్ నాయకులు కాడబోయిన సదానందం, మార్గం శ్రీకాంత్, స్థానిక కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికునికి ఏమి జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత



**నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కార్మికుడు డ్రైవర్ శంకర్ గౌడ్‌కు ఏమి జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యతని నల్లబెల్లి మండల సిపిఐ నాయకులు కడియం క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా రెండున్నర సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ కార్మికులను చిన్నచూపు చూస్తున్న వైఖరిని నిరసిస్తూ ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన కోరికల కోసం శాంతియుత ఉద్యమం చేస్తుంటే పట్టించుకోకుండా ప్రభుత్వం ఉండడం బాధాకరమన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ఏ విధంగా మోసం చేసిందో అదే విధంగా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదే బాటలో కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఆర్టీసీ కార్మికులకు అండగా సిపిఐ పార్టీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోగా కార్మికులకు వ్యతిరేకంగా ఒంటెద్దు పోకడ పోతుందని దీంతో ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన పలువురిని ఆవేదనకు గురిచేసిందని ఆ కార్మికుడికి ఏమి జరిగినా అవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని ఆయన డిమాండ్ చేశారు. సమస్యను ఉద్యమాల ద్వారా పరిష్కరించుకొని ముందుకు సాగాలే తప్ప ప్రాణ త్యాగానికి పాల్పడకూడదని ఆయన ఆర్టీసీ కార్మికులను కోరారు. వీరి వెంట అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు సిపిఐ నాయకుడు పరికి కోర్నెల్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సిపిఐ నాయకుడు మామిండ్ల పెద్ద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**బచ్చన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



టి వి టి ఎ ఎ్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి అధ్యక్షతన టీపిటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ి టిపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మహమ్మద్ అంకుషావలి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈరాష్ట్ర విద్యాసదస్సులో అతిథిగా విద్యాశాఖ సంచాలకులు డా. నవీన్ నికోలస్, కోదండరామ్, హరిగోపాల్, చింతకింది కాసిం మొదలగు ప్రముఖులు ఉపన్యాసాలు ఉంటాయన్నారు. సమాజ సమస్యల పరిష్కారంకోసం ఈ విద్యాసదస్సు ఒక మార్గనిర్దేశనం చేసేవిధంగా అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ గిరీష్, నర్సింహారెడ్డి, మహంకాళి యాదగిరి, బాలరాజు, గట్టు రామచంద్రం, యాదగిరి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం హర్షనీయం

**నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



ఆర్యవైశ్య సామాజిక వర్గ కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ప్రభుత్వం ఇక నుండి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన నిర్ణయం అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు గుప్తా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్య వైశ్యులు వాసవి మాత జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎదురు చూస్తున్న తరుణంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు వాసవి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటన విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ మహోత్తర కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఆర్యవైశ్య మహాసభ అధినాయకులకు రాష్ట్ర మంత్రివర్గానికి ఆయన పేరుపేరునా నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## ఉపాధి హామీ పనులను సద్వినియోగపర్చుకోవాలి



**నల్లబెల్లి,ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి కూలీ సద్వినియోగపరచుకోవాలని మండలంలోని శనగరం గ్రామ సర్పంచ్ ఊట్కూరి అశోక్ గౌడ్ కోరారు. గురువారం గ్రామ సమీపంలో గల దొప్పని చెరువులో ఉపాధి హామీ పనులను సర్పంచ్ అశోక్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వలసలను తగ్గించడానికి పార్లమెంటులో ఉపాధి హామీ పథకానికిని చట్టబద్ధత కల్పించి పనికి తగ్గ వేతనం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన గుర్తు చేశారు. జాబ్ కార్డు ఉన్న ప్రతికూలి పని కోసం వలస వెళ్లకుండా ఉన్నచోటనే పని కల్పించేదే ఉపాధి హామీ పథకమని ఆయన తెలిపారు. పనికి తగ్గ వేతనం రోజుకు రూ. 307 సంపాదించుకునే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ యు రమేష్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు 15వేల విరాళం



**నర్సంపేట,ఏప్రిల్ 23,ప్రభాతవార్త**

గురిజాల ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు 15వేల విరాళం అందించారు. గురువారం గురిజాల గ్రామంలో ఉన్నత విద్యను ప్రోత్సహించడం కోసం జీకే ఫౌండేషన్ (గడ్డం సాలమ్మ లింగమ్మ కిష్టయ్య) గారి జ్ఞాపకార్థం అలువాల వీరేందర్ 2024లో స్థాపించిన జికె ఫౌండేషన్ ప్రతి సంవత్సరం ప్రైమరీ స్కూల్, హై స్కూల్, మెడికల్, ఇంజనీరింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సరం 1,50,000 ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుంది. వీరేందర్ దాతృత్వమును గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.

## చదువుతోపాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

**చెన్నారావుపేట,ఏప్రిల్ 23,ప్రభాతవార్త**



విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఈదునూరి రవీందర్ రెడ్డి అన్నారు. ప్రాథమిక పాఠశాలనందు 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితం అవుతుందని, నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నడవడికను అలవర్చుకోవాలన్నారు. వారి భావిజీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని, ఉన్నత సమాజ నిర్మాణానికి విద్యార్థులు తోడుపడాలని, వేసవి సెలవులలో జాగ్రత్తగా ఉండాలన్నారు. 5వ తరగతి పూర్తి చేసుకుని 6వ తరగతిలో ప్రవేశించబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిలు ఇండ్ల సూరయ్య, అనిల్ కుమార్ పూదోట, మర్రి రాజు, కోర్పొజు మంజులరాణి, కన్యధార అనిల్ కుమార్, భూక్యా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మల్హర్ రావు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తాడిచెర్ల , పెద్దతుండ్ల మరియు అడువాలపల్లి గ్రామం లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పి ఎ సి ఎస్ అఫీషియల్ పర్సన్ ఇంచార్జీ రిలీఫ్ రెడ్డి సర్పంచులు బండి స్వామి, బండారి నరసింహం,అజ్మీర సారక్క తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వార కల్పిస్తుందని దీన్ని రైతులు వినియోగించుకోవాలి తెలిపారు. అదేవిధంగా నాణ్యమైన ధాన్యం కోసం ప్యాడి క్లీనర్స్ లేదా ఇతర పద్ధతుల ద్వారా తూర్పల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత ఏపీ క్యు నిబంధనలు పాటించాలని తెలిపారు. నిబంధ నలకు అనుగుణంగా ఉన్న ధాన్యానికి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు ( ఏ ఈ ఓ) టోకెన్ జారీ చేయడం జరుగుతుందని, టోకెన్ జారీ చేసినవి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపుల విషయంలో రైతులు తప్పని సరిగా ఆధార్ కార్డు మరియు మొబైల్ నంబర్ అనుసంధానం చేస్కొని ఉంటేనే ఓటిపి ద్వారా కొనుగోలు చేయటం చేయటం జరుగుతుంది వివరించారు. ఈ కార్యక్రమం లో దుబ్బపేట సర్పంచ్ భుక్య రవీందర్ ,తాడిచర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, మాజీ పీ ఏ సీ ఎస్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య, వార్డ్ మెంబర్ వోన్న తిరుపతి రావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వన్నాల ఓదెలు, లింగంపల్లి నర్సింగ రావు,మాజీ సర్పంచ్ బానోతు రాజు నాయక్, మండల నాయకులు బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి శ్రీజ, ఏఈఓ లు పృథ్వీ, శిరీష, సొసైటీ సీఈవో సంతోష్ మరియు రైతులు, హమాలీలు, పీ ఏ సీ స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్ట మధు చిత్రపటానికి పాలాభిషేకం

### మానేరు పై బ్రిడ్జి నిర్మాణం, భూపాలపల్లి కి రహదారి .. పుట్ట మధు ఘనతే .. మండల బిఆర్ఎస్ నాయకులు



**మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి మెరుగైన రవాణా సదుపాయం కల్పించడంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాత్ర ఎవరు కాదన లేనిదని మండల బిఆర్ఎస్ నాయకులు కొనియాడారు. గురువారం మండలంలోని కిషన్ రావు పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పుట్ట మధు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తాడిచెర్ల మానేరు పై వంతెన నిర్మించి తాడిచెర్ల నుండి జిల్లా కేంద్రమైన భూపాలపల్లి కి అటవీ మార్గంలో భూపాలపల్లి 1 ఇంక్లైన్ వరకు రోడ్డు నిర్మాణం కోసం ఆనాడు మంథని శాసనసభ్యులుగా ఉన్న పుట్ట మధు చేసిన కృషిని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, మండల కేంద్రమైన తాడిచర్ల కు అన్ని వైపుల నుండి రవాణా సౌకర్యం ఉండాలనే ఏకైక లక్ష్యంతో అనేక రోడ్లను మరియు వంతెనలు నిర్మించడం జరిగిందని తద్వారా నాటి కృషి ఫలితం గానే నేడు భూపాలపల్లి రోడ్డు నిర్మాణం జరుగుతుందని నాయకులు తెలిపారు. నాడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన అభివృద్ధి కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైన కారణం చేతనే ఓటమి చవి చూడవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు పుట్ట మధు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తాము చేసామని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ వైఖరి మానుకోవాలి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు జాగిరి హరీష్ , ఢిల్లీ రాజు, అజ్మీరా సమ్మయ్య,అజ్మీరా బాలాజీ నాయక్,రవీందర్, నారా రమేష్, యాదగిరి, ఇనుముల సతీష్,దేవేందర్, బండ రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రావు,బండారి సమ్మయ్య,మండపల్లి శ్రీధర్,జక్కుల లక్ష్మయ్య, నారా సమ్మయ్య,తోట బాపు,తోట శంకర్,పైడాకుల చంద్రయ్య,నల్లాల బుచ్చయ్య,బండారి సత్తయ్య,పెండ్యాల రాజు,సజ్జల తిరుపతి,మధుసూదన్ రావు,పురుషోత్తం రావు,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డుకాదు

### లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### గిరిజన బాలికల పాఠశాలలో ప్రజా పాలన సంక్షేమ వారోత్సవాలు



**కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త** చదువుకు పేదరికం ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డు కాదని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లితండ్రులకు అలాగే మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కాటారం మండలం మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 20 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో నాల్గవ రోజు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రగతి నివేదికల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అధి కారులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి సంక్షేమ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి నివేది కలను జిల్లా



కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోను రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిటీడబ్ల్యూఓ నాగసాగర్, ఎంపిడిఓ బాబు, సర్పంచ్ పవిత్ర, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారీపై పోలీసుల మెరుపు దాడి

**మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆడవాల పల్లి గ్రామంలో అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలపై కొయ్యూరు ఎస్సై 2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 20 లీటర్ల గుడుంబాను పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా 150 లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమ గుడుంబా తయారీ, రవాణా మరియు విక్రయ దారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత గుడుంబాకు మరియు మాదకద్రవ్యాలకు బానిసలై భవిష్యత్తు కోల్పోవద్దని సూచించారు. ఈ దాడులలో కొయ్యూరు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# మహిళా లోకానికి పుట్ట మధు క్షమాపణ చెప్పాలి

### మాజీ ఎమ్మెల్యే మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి

### కాటారం మండల మహిళా కాంగ్రెస్ డిమాండ్



**కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** ఈ నెల 20న కాటారం మండలకేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను కాటారం మండల మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం కాటారం మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకురాళ్లు పాల్గొని పుట్ట మధు తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా కాటారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి మాట్లాడుతూ.. బహిరంగ సభ సాక్షిగా పుట్ట మధు మాట్లాడిన మాటలు అత్యంత దుర్మార్గమైనవని, అవి మహిళా లోకాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు. రాజకీయ లబ్ది కోసం మహిళల గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. మల్హర్ మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు మాట్లాడేటప్పుడు సంస్కారంతో వ్యవహరించాలని, కానీ పుట్ట మధు తన స్థాయిని మరచి అసభ్యకరంగా మాట్లాడటం సరికాదన్నారు. తక్షణమే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే, ఓర్వలేక పుట్ట మధు ఇటువంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. మహిళా శక్తిని తక్కువ అంచనా వేస్తే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తపెల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలు రజిత, పరికిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షురాలు దుర్గం లలిత మరియు ఇతర మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ జన్మదిన వేడుకలు

**మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరు గ్రామ ఉపసర్పంచ్, మల్హర్ రావు మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు లకావత్ సవేందర్ జన్మదిన వేడుకలను గురువారం కొయ్యూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ హాజరై సవేందర్ కు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజమ్మ మాట్లాడుతూ సవేందర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో రాజకీయంగా అంచలంచెలుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లలపట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

**చిల్పూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



ప్రతీ ఒక్క తల్లిదండ్రులు పిల్లలపట్ల జాగ్రత్త వహించాలని చిల్పూర్ ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలో వివిధ ప్రైవేట్ పాఠశాలలు వేసవికాల సెలవులు ఇవ్వడం జరిగిందని, పిల్లలు స్నేహితులతో హడావిడిగా వెళుతూ ఈత రాకుండా బావిలో తొంగి చూడడం అటువంటివి జరుగుతున్న నేపథ్యంలో పిల్లలపట్ల తల్లిదండ్రులు వారిని పర్యవేక్షించాలన్నారు. ముఖ్యంగా ఈతరాని పిల్లలను బావులు, చెరువుల వద్దకు తీసుకువెళ్లకూడదన్నారు. వారికి నీటిని చూడగానే సంతోషంతో అందులోకి దిగాలనే ఆకాంక్ష పుడుతుందని దీంతో వారి ప్రాణాల మీదికి తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. కావున ప్రతీఒక్క తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా గమనిస్తు ఉండాలని తెలిపారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరీఫయర్ అందచేత



**రఘునాథపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం "స్ట్రీట్ కాజ్ – ది వాటర్ ప్రాజెక్ట్ " వారి ఆధ్వర్యంలో నీటిశుద్ధి యంత్రం (వాటర్ ప్యూరిఫయర్)ను అందజేశారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న ఈ ప్రాజెక్టు నిర్వాహకులు ఫౌజీ పర్మిందర్‌సింగ్ ఆధ్వర్యంలో నలుగురు బి.టెక్ విద్యార్థులు స్వయంగా వచ్చి పాఠశాలలో ప్యూరిఫయర్‌ను అమర్చారు. ఈ కార్యక్రమానికి జెడ్పిహెచ్ఎస్ మండలగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజపాల్‌రెడ్డి అధ్యక్షత వహించగా మండలగూడెం గ్రామసర్పంచ్ ద్యాగల రాజశేఖర్ అమ్మఆదర్శ పాఠశాల చైర్పర్సన్ ఉత్తెపు ఉమారాణి ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల విద్యార్థులకోసం విద్యార్థుల మంచినీటి అవసరాల నిమిత్తం అధునాతన వాటర్ ప్యూరిఫైయర్‌ను పాఠశాలకు అందజేయడం చాలా ఆనందంగా ఉందని శ్రీ ఫౌజీ పర్మిందర్ సింగ్ టీం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామమోహన్, రవీందర్, అనిల్‌కుమార్, మల్లేశ్, విజయలక్ష్మి, భాను, రవీందర్ పాల్గొన్నారు.

## అరుదైన గౌరవం అందుకున్న ఉపాధ్యాయుడు కందగట్ల

**రఘునాథపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



ముప్పై ఏళ్లుగా ఆంగ్ల బోధనలో విశేషసేవలు అందిస్తున్న తెలంగాణ మోడల్‌స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ ఆంగ్లభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజస్థాన్‌లోని కోటలో జ్ఞాన్‌ఉదయ్ ఫౌండేషన్ వారు ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నేషనల్ అచీవర్స్ అవార్డును ప్రకటించారు. గురువారం వెల్దిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ చేతులమీదుగా గణేష్ ఈ అవార్డును అందుకున్నారు. గణేష్ తన బోధనలో వినూత్న పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థులలో ఆంగ్ల భాషా పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలోనూ ఆయనకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అనేక పురస్కారాలు లభించాయి. వాటిలో విద్యారత్న, గురురత్న, ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు ముఖ్యమైనవి. అంతేకాకుండా, నైజీరియాకు చెందిన అంతర్జాతీయ ఆన్‌లైన్ విద్యా సదస్సు, ఏవాక్ త్రూ ఎడ్యుకేషన్‌లో వక్తగా పాల్గొంటూ తన ప్రతిభను అంతర్జాతీయ వేదికపై చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తోటి ఉపాధ్యాయులు గణేష్ కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గడ్డం జయశ్రీతో ఉపాధ్యాయులు రవి, శశికుమారి, సురేఖ, రాజు, మల్లం శ్రీధర్, సౌజన్యప్రియ, పార్వతి, వినీల, రుద్రమదేవి, షహానా, మాలతి, శ్రీను, మోహన్‌రావు, వసంత మాధురి, లలిత, అమనగంటి బాలరాజు, రాజయ్య, వెనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకారం మరిచిపోలేము



**చెన్నారావుపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

విద్యార్థుల సంక్షేమ పాఠశాల అభివృద్ధికి దాతలు చేస్తున్న సహకారం ఎప్పటికి మరిచిపోలేమని మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ అన్నారు. స్వర్గీయ మాడపాటి రామలింగేశ్వర జ్ఞాపకార్థం అతని కుమారుడు మాడపాటి కోటేశ్వర్‌రావు కోడలు నాగశిల్ప పాఠశాలలో వంటగది నిర్మాణానికి రూ.50వేలు అందించారు. ఇదే పాఠశాలలో అతని అల్లుడైన ఉపాధ్యాయుడు సంతోష్‌కుమార్ సహకారంతో నిర్మించిన వంట శాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఎంతో లక్ష్యంతో వారు ముందుకు రావడం గర్వకారణమన్నారు. గత ఏడాది పాఠశాలకు బేంచీలతో పాటు క్రీడా సామాగ్రి అందిచాడన్నారు. ఇంత పెద్ద ఎత్తున సహకారం అందిస్తున్న లోకేశ్వర్‌రావు నాగశిల్ప దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరికొంత మంది దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

## రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడిగా రమేష్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో అధ్యక్షుడు గోపిరజక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తన పనితీరును గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశాడు. రజకుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కాగా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర బాధ్యులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, నార్లగారి కుమారస్వామి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం తదితరులు ఉన్నారు.

## కాపాడాల్సిన వారే... కాజేశారా...!

**-చలపర్తి గోదాంలో వంద క్వింటాళ్ల బియ్యం బస్తాలు మాయం**

**-బాధ్యులపై చర్యలకు రంగం సిద్ధం**

**దుగ్గొండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

కంచే చేనుమేస్తే ఇక కాపాడేది ఎవరో అన్న చందంలాగా ప్రభుత్వానికి సంబంధించిన బియ్యం బస్తాలను కాపాడే సిబ్బంది వాటిని కాజేసిన చందంలాగా మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వంద క్వింటాళ్ల ప్రభుత్వ బియ్యం మాయం కావడం కలకలాన్ని రేపింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే మండలంలోని చలపర్తి గ్రామంలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలోని గోదాముల్లో ప్రభుత్వం బియ్యం నిల్వలు చేపడుతుంది. ఇందులో బియ్యం బస్తాలు, మాయమైనట్లు టాస్క్‌ఫోర్సు విజిలేన్స్ అధికారుల దృష్టికి రావడంతో తనిఖీలు కొనసాగించారు. అదేవిషయాన్ని సంబంధిత జిల్లా అధికారులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు గోదాం వద్దకు చేరుకొని తనిఖీలు కొనసాగించారు. రికార్డుల్లో ఉన్న లెక్కలకు గోదాములో ఉన్న నిల్వలకు తేడాలు గుర్తించారు. వంద క్వింటాళ్ల బియ్యం బస్తాలు మాయమైనట్లు గుర్తించారు. వీటి విలువ రూ.403037 ఉన్నట్లు నిర్ధారించుకున్నారు.

**-బాధ్యులపై చర్యలకు రంగం సిద్ధం...**

కాగా ఈ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గోదాం మేనేజర్ స్వప్న జూనియర్ సహాయకుడు శ్రీకాంత్‌లపై దుగ్గొండి పోలీస్టేషన్‌లో పౌరసరఫరాల శాఖ డీఎం సంధ్యారాణి ఫిర్యాదు చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూడటంతో స్థానికంగా కలకలాన్ని రేపింది. ప్రభుత్వ యంత్రాంగమే ఇలా అవకతవకలకు పాల్పడటం పలువురిని విస్మయానికి గురి చేస్తుంది. కాగా ఇదే విషయంపై స్థానిక ఎస్ఐని ప్రభాతవార్త వివరణ కోరగా ఫిర్యాదు చేసింది నిజమే అని విచారణ కొనసాగుతుందన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**జనగామ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరై మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సగర వంశీయులైన భగీరథ మహర్షి గంగానదిని స్వర్గంనుంచి భూమిపైకి తీసుకువచ్చిన గొప్ప తపస్వి అని కొనియాడారు. భగీరథుడు పట్టుదలకు ప్రతీకఅని, ఏదైనా సాధించాలనే సంకల్పానికి, నిరంతర కృషికి "భగీరథప్రయత్నం" ఒక గొప్పస్ఫూర్తి అని తెలిపారు. భగీరథ మహర్షి త్యాగం, పట్టుదల ప్రతీఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, కులసంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన చిత్రపటానికి అంజలి ఘటించి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి ఎన్.ఎల్.నరసింహరావు, ఏబీసీడీఓ రవీందర్, కులసంఘాల నాయకులు, పెద్దలు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు.. ఒక కుటుంబం అని నిరూపణ



**రఘునాథపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని వెల్దిగ్రామం పేరు వినగానే ముందుగా గుర్తొచ్చేది అక్కడి ప్రజలమధ్య ఉన్న ఆప్యాయత, ఐక్యత. కష్టకాలంలో ఎవరూ ఒంటరిగా ఉండకుండా ఒక కుటుంబంలా కలిసి నిలబడటం ఈగ్రామం ప్రత్యేకత. తాజాగా మరోసారి అదే ఐక్యతను వెల్ది ప్రజలు చూపించారు. కొన్నిరోజుల క్రితం గ్రామానికి చెందిన అల్ల మధు తల్లి ఆళ్ల రేణుక కోతులను కొట్టె క్రమంలో ఇంటిపై నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆమె వెన్నుపూస విరగడంతో చికిత్సకోసం భారీఖర్చులు అవసరమయ్యాయి. ఆర్థికంగా సాధారణ స్థితిలో ఉన్నకుటుంబం ఈఖర్చులను భరించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే గ్రామస్తులు స్పందించి గ్రామ వాట్సాప్ ద్వారా తమవంతు సహాయంగా ముందుకు వచ్చారు. గ్రామంలో ఉన్నపెద్దలు, యువకులు కలిసి విరాళాలు సేకరించి మొత్తం రూ.1,05,850 నగదును ఆళ్ల రేణుక కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మనఊరిలో ఎవరికి కష్టంవచ్చినా అది అందరి సమస్యేఅని తెలిపారు. వెల్ది గ్రామం ప్రజల ఈసహాయస్ఫూర్తి, ఐక్యత ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

## ఖానాపురం ఎస్ఐగా రామ్మోహన్

**ఖానాపురం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



ఖానాపురం ఎస్ఐగా రామ్మోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు విధులు నిర్వహించిన ఎస్ఐ రఘుపతి బదిలీ కాగా మడికొండ నుంచి ఖానాపురం ఎస్‌హెచ్‌వోగా రామ్మోహన్ బాధ్యతలు స్వీకరించారు.

# మత్తు ద్రవ్యాలు-బాల్య వివాహాలపై అవగాహన

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 23:**





ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రత్యేక కార్యాచరణ)లో భాగంగా గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని టీజీటిడబ్ల్యూఆర్ఎస్ స్పోర్ట్స్ (బాయ్స్), జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం-ములుగు ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు మాదక ద్రవ్యాల నిషేధం, బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీసీపీయూ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారిణి సీడీపీవో ఈపీ ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ, "మత్తు మాదక ద్రవ్యాలు శరీరానికి అనారోగ్యం, బాల్య వివాహాలు కుటుంబానికి అనారోగ్యం" అని పేర్కొన్నారు. యువత క్రమ శిక్షణాయుతమైన జీవన శైలిని అవలంబించి ఎదగాలని సూచించారు. ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలు ఆనందాన్ని ఇవ్వవని, అవి ప్రాణాంతకమని హెచ్చరించారు. టెక్నాలజీని సరైన దిశలో వినియోగించకపోతే అది వినాశనానికి దారితీస్తుందని చెప్పారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు అనవసర అలవాట్లకు దూరంగా ఉండి కొత్త విషయాలు నేర్చుకోవాలని, వడదెబ్బ నుండి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే పోషణ పఖ్వాడా సందర్భంగా పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ "బాల్య వివాహం-బ్రతుకు ఆగం" కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన శిక్షలను వివరించారు. ఎవరైనా పిల్లలు ఆపదలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098/112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర టిఎస్ సంకల్పించిన బాలలకు అనుకూల వాతావరణం కోసం అందరూ సహకరించాలని కోరారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఎన్. స్వప్న మాట్లాడుతూ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల బాలల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. బాలికల సంరక్షణ, విద్య, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత అవసరమని "భేటీ బచావో-భేటీ పడావో" కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. చివరగా విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీటిడబ్ల్యూఆర్ఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు వాసం సాంబశివరావు, బానోత్ రాజు నాయక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి ; ఆర్‌సీఎస్ డిమాండ్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 23:**



ఆర్టీసీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రైతు కూలీ సంఘం (ఆర్‌సీఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. సమ్మెకు 41 రోజుల ముందే నోటీసు ఇచ్చినప్పటికీ, అప్పుడే అధికారుల కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేయడం సరైన చర్యగా కనిపించడం లేదని పేర్కొంది. కార్మికుల్లో నమ్మకం కలిగేలా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరింది. కార్మికుల ప్రధాన డిమాండ్లలో భాగంగా, ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వ రంగ సంస్థగా ప్రకటించి విలీన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, యూనియన్ల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని, వేతన సవరణ, పీఆర్‌సీ బకాయిలు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసింది. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం చేపట్టిన ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణను ఉపసంహరించుకోవాలని, గత కొనుగోళ్లపై ఖర్చులాభాల పరిశీలన జరపాలని కూడా ఆర్‌సీఎస్ కోరింది. ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించింది. ఆర్టీసీ సమ్మెకు ఇతర కార్మిక సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు టీఎన్‌జీవో, టీజీవో సంఘాలు సంఘీభావం ప్రకటించాలని పిలుపు నిచ్చింది. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, ఈసారి కార్మికులకు మద్దతుగా నిలవాలని సూచించింది. గతంలో సమ్మెల సమయంలో కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను గుర్తుచేస్తూ, ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగులు తమ బకాయిల కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ప్రస్తావించింది. కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ప్రభుత్వం వెంటనే చర్చలకు వచ్చి సమస్యలను పరిష్కరించి, ఆర్టీసీ సమ్మెను త్వరగా ముగించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అదే సమయంలో కార్మిక సంఘాలు కూడా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగాలని రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, వెల్తురు సదానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల యుగేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు రైతు కూలీ సంఘం (ఆర్‌సీఎస్), తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

# డిజిటల్ జనగణనకు సిద్ధం

ఇండ్ల గణనకు శిక్షణ ప్రారంభం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 23:** జనగణన 2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ఎం. ప్రకాష్ సూచించారు. గురువారం ములుగు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో మున్సిపాలిటీ పరిధిలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 33 ప్రశ్నలతో కూడిన వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని తెలిపారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన సర్వే, అనంతరం 2027 ఫిబ్రవరిలో జనాభా గణన చేపట్టనున్నట్లు వెల్లడించారు. దేశంలో తొలిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో జనగణన నిర్వహించనున్నట్లు తెలిపారు. ములుగు మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ ఇంచార్జ్ అధికారిగా వ్యవహరించనుండగా, ఏ. మధుసూదన్, డి. వెంకటేశ్వర్లు శిక్షణ అందించారు. కార్యక్రమంలో గణాంకాధికారి భూక్య లాల్, మాస్టర్ ట్రైనర్ హమీద్ పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లాలో "శ్రీ మహర్షి భగీరథ" జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ మాట్లాడుతూ, అసాధ్యాన్ని సాధ్యం చేసే ప్రతి మనిషి భగీరథుడే అని అన్నారు. గంగా నదిని స్వర్గం నుండి భూమికి తీసుకువచ్చిన మహర్షి భగీరథుడి తపస్సు, సంకల్పం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సగర జిల్లా అధ్యక్షుడు కోడిపాక రవి సగర, జిల్లా కార్యదర్శి కురిమిల్ల మహేందర్, నాయకులు కోడిపాక నలువాల నర్సయ్య, దేవునురి భరత్, జెట్టి పూర్ణచందర్, అనిశెట్టి రాజుకుమార్, కురిమిల్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సంక్షేమ భవన సిబ్బంది, బీసీ వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు యం. మొగిళి, సరిత, మానస, రేణుక, సాదలు, ప్రతాప్, కుమారస్వామి, రత్నాకర్, నాలుగవ తరగతి ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలిపారు.

## ములుగు వార్త

# 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ఇండియా బ్లాక్ ఎంపీల పోరాటం అభినందనీయం.

ధనపనేని వెంకటేశ్వర్లు,

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు.



**వెంకటాపురం ప్రభాతవార్త,** పార్లమెంట్‌లో ఈ నెల 17న కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఓటు వేసిన ఇండియా బ్లాక్ ఎంపీలకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ధనపనేని వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుగా చూపిస్తూ ఈ సవరణను ప్రవేశపెట్టిన విధానాన్ని ఇండియా బ్లాక్ ఎంపీలు గట్టిగా ప్రతిఘటించి, సమర్థవంతంగా ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యతో దేశానికి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు సంభవించే ప్రమాదాన్ని అడ్డుకున్నారని అన్నారు. మాజీ ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ, అటల్ బిహారీ వాజ్పేయి ప్రభుత్వాలు దేశ ప్రయోజనాల దృష్ట్యా జనాభా నియంత్రణ చేపట్టిన దక్షిణాది రాష్ట్రాలు డిలిమిటేషన్‌లో నష్టపోకూడదని రాజ్యాంగ సవరణల ద్వారా సీట్ల పెంపును నిలిపివేశాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం జనాభా ఆధారంగా ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచి, పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ కుట్రను ఇండియా బ్లాక్ పార్టీలు తిప్పికొట్టాయని తెలిపారు. ఈ సందర్భంగా ఇండియా బ్లాక్ ఎంపీలను సమన్వయం చేసిన మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ లకు ధనపనేని వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగులో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 23:** ములుగు జిల్లాలో ఏప్రిల్ 24 నుంచి జూన్ 7 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారులు తెలిపారు. ఈ శిబిరాల్లో వివిధ క్రీడల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ ఇవ్వడానికి ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన శిక్షకులకు రూ.5 వేల గౌరవ వేతనం పాటు క్రీడా సామగ్రి అందజేస్తామని చెప్పారు. శిబిరాల్లో పాల్గొనే బాలబాలికలకు గుర్తింపు పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో

# భక్తుల సౌకర్యార్థం గ్రీన్ మ్యాట్లు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



ఎండ తీవ్రత విపరీతంగా పెరగడంతో దర్శనానికి వచ్చే భక్తుల ఇబ్బందులను గ్రహించి పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేశారు. దేవాలయం చుట్టూ ఇసుక ఉండటంతో భక్తులకు ఎండ వేడిమిలో నడవటం చాలా ఇబ్బందిగా మారిందని అందుకనే గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేసి పరిచినట్లు ఈవో ఇమ్మడి భాస్కర్ తెలిపారు. దీంతో భక్తులకు కాస్త ఉపశమనం కలుగుతుందని ఈవో భాస్కర్ అన్నారు.

# 25 మిస్సింగ్ మొబైల్స్ రికవరీ

బాధితులకు మొబైల్స్ అందజేసిన ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 23:** ములుగు జిల్లా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన 25 మొబైల్ ఫోన్లను పోలీసులు గుర్తించి బాధితులకు తిరిగి అందజేశారు. ఆన్‌లైన్ సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదుల ఆధారంగా స్టేషన్ సిబ్బంది, ఐటీ కోర్ టీమ్ సహకారంతో ఈ నెలలో మిస్సైన మొబైల్స్‌ను విజయవంతంగా ట్రేస్ చేశారు. జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ చేతుల మీదుగా బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ పోలీస్ సిబ్బంది, ఐటీ కోర్ టీమ్‌ను ఆయన అభినందించారు. తక్కువ సమయంలోనే ఫోన్లు రికవరీ చేయడం పోలీసుల సమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. మిస్సింగ్ మొబైల్స్ రికవరీపై అన్ని పోలీస్ స్టేషన్లు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై నిరంతర ఫాలోఅప్ ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలు తమ వ్యక్తిగత వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# కూలిన ప్రభుత్వ కుట్రలు

బీఆర్ఎస్ మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావుపై చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ తరపున స్వాగతిస్తున్నామని మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కక్షపూరితంగా దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, న్యాయ స్థానాల ముందు నిలవలేకపోతున్నదని విమర్శించారు. పీసీ ఘోష్ నివేదిక హైకోర్టులో నిలబడలేకపోవడం ఇందుకు నిదర్శనమని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు నీళ్లు, కరెంటు రావని అవహేళన చేసిన వారిని ఖండిస్తూ, రాష్ట్రాన్ని సాధించి రైతులకు 24 గంటల విద్యుత్, సాగునీరు అందించిన నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల ద్వారా రైతులను బలోపేతం చేశారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై బురద చల్లడం దుర్మార్గమని అన్నారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలినప్పటికీ, గత రెండున్నర సంవత్సరాలుగా మరమ్మతులు చేయకపోయినా రైతులకు నీళ్లు అందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వానికి నిజంగా రైతులపై చిత్తశుద్ధి ఉంటే మరమ్మతులు ఎప్పుడో పూర్తి చేసేదని, కానీ రాజకీయ ప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును బూచిగా చూపిస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కుట్రపూరిత చర్యలు మానుకుని ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని చీదర సంతోష్ కోరారు.

# నష్టపోయిన పంటను పరిశీలిన

రైతులను పరామర్శించిన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.



**మంగపేట ఏప్రిల్23, ప్రభాతవార్త.** మంగపేట మండలం లో కురిసిన భారీ వర్షానికి కమలాపురంలో బుధవారం కురిసిన భారీ అకాల వర్షాల కారణంగా కళ్లాల్లో తడిసిపోయిన వరి ధాన్యాన్ని, పొలాల్లో నేలకొరిగిన వరి పంటను గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మండల వ్యవసాయ అధికారి చేరాలు తో కలిసి క్షేత్రస్థాయిలో నష్ట పోయిన పంటలను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి కష్టాలను, నష్టాలను అడిగి తెలుసుకున్నారు. వర్షం పడుతుందేమో అని టార్పాలిన్లతో ధాన్యం రాశులను కప్పుతున్న రైతులను చూసి అధైర్య పడవద్దని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ అన్నదాత కష్టం వృథా కాకూడదు. రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రభుత్వం పూర్తిగా రైతులకు అండగా ఉంటుంది అని తెలియజేశారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేసేలా సంబంధిత వ్యవసాయ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు పంట నష్ట వివరాలు సేకరించి వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపి పరిహారం అందేలా చూస్తాం. గాలి బీభత్సం వలన పలు కరెంటు స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన విషయాన్ని గమనించి వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వేగవంతంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. రైతన్నలు ఎవరూ అధైర్య పడవద్దు. మీ కష్టం మాకు తెలుసు. ప్రజా ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా గాలులకు చెట్లు విరిగి పడటంతో కరెంట్ స్తంభాలు విరిగి పద్దాయి వారిని తొలగించి విద్యుత్ ను పునరుద్ధరణ పనులు చేస్తున్న అధికారులతో మాట్లాడారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చేరాలు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ప్రకటించిన సీఎం. రేవంత్ రెడ్డి

**మంగపేట ఏప్రిల్ 23, ప్రభాతవార్త.**



రాష్ట్ర పండుగగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని ఆర్యవైశ్య సమాజం హర్షాతిరేకంతో స్వాగతిస్తోంది . ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించడం గొప్ప గౌరవప్రదమైన నిర్ణయం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడటం ద్వారా వాసవీ మాత మహిమ మరింత విస్తృతంగా ప్రజల్లోకి చేరుతుంది. ఈ సంవత్సరం ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగగా ఘనంగా జరగనున్న వేడుకలు సమాజానికి ఆనందాన్ని, ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగిస్తాయి. కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ జీఓ విడుదలకు కృషి చేసిన తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాతకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి కూడా మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్య తెలంగాణ రాష్ట్ర మహా సభ తరఫున ఉపాధ్యక్షులు సిద్దంశెట్టి వైకుంఠం, ఈ నిర్ణయం ఆర్యవైశ్యుల గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొంటూ, ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దంశెట్టి లక్ష్మణ్ రావు, జిల్లా కార్యదర్శి ఆనంతుల కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు సిద్ధంశెట్టి కనకారావు, ఆనంతరవి, సింగిరికొండ శ్రీనివాస్, మాడి శెట్టి రాజమౌళి, నేరెళ్ల బత్కయ్య , మాగం సద్గురు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## ఈదురు గాలులు భారీ వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన తహసిల్దార్

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 23:





ఏటూరు నాగారం మండలంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం వలన ఇంటి పైకప్పులు విరిగిపోవడం, చెట్లు విరిగి ఇండ్ల పై పడుట వలన ఇల్లు దెబ్బతిన్నాయని సమాచారం మేరకు స్థానిక తహశీల్దార్ జగదీశ్వర్ గురువారం రామన్నగూడెం, కోయగూడ ఎల్లాపూర్, లంబాడి తండా, పాప్యాపూర్ గ్రామాలను సందర్శించి నష్టం వాటిల్లిన ఇండ్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భారీ వర్షం వలన మొత్తం 42 ఇండ్లు వర్షానికి దెబ్బ తిన్నాయని ఇందులో 41 పాక్షికముగా 1 పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపినారు. ఇట్టి నష్టం వాటిల్లిన ఇంటి వివరాలను నమోదు చేసి ప్రభుత్వం ద్వారా బాధితులకు నష్టపరిహారం చెల్లించు విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కిరణ్, రెవెన్యూ సిబ్బంది, గార ఆనంద్ వివిధ గ్రామాల బాధిత గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో సంసిద్ధత మేల గ్రాడ్యుయేషన్ డే

గోవిందరావుపేట ప్రభాత వార్త



మండలం లోని దుంపల్లిగూడెం అంగన్వాడీ సెంటర్‌లో పి అండ్ జి ప్రథమ్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళా మరియు గ్రాడ్యుయేషన్ డే గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సీతారామ్ నాయక్ హాజరయ్యారు.ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఇంచార్జి సీడీపీఓ. విజయ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ పాఠశాలలు కూడా పనిచేస్తున్నాయని, ఆటలు-పాటల ద్వారా విద్య బోధిస్తున్నామని తెలిపారు. అలాగే గర్భవతులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారం అక్కడే తినాలని సూచించారు. పి అండ్ జి ప్రథమ్ మాస్టర్ ట్రైనర్ బండారి అనిల్ పిల్లలకు ఐదు అభివృద్ధులపై ఆటలు నిర్వహించారు. దాదాపు 32 మంది పిల్లలు ఆటలు, పాటలు, కథలు, సంభాషణ, పూర్వ గణిత భావనలు ప్రదర్శించి తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. భాష, మేధస్సు, సామాజిక అభివృద్ధి, సృజనాత్మకత గురించి వివరించి, పిల్లలకు రిపోర్ట్ కార్డులను సర్పంచ్ సీతారామ్ నాయక్ ,ఉప సర్పంచ్ బండి రాజశేఖర్ ,ఇంచార్జి సీడీపీఓ. విజయ చేతుల మీదుగా అందజేశారు. ప్రీస్కూల్ వస్తువుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వప్న , వార్డ్ మెంబర్స్ రజిత ,సోమయ్య టీచర్లు దీప , రుక్మిణి, కల్పనా, సుమతి రాణి, సుగుణ, ఆశ వర్కర్ రాజేశ్వరి అలాగే పిల్లలు మరియు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 23**

పాలకుర్తి శాసనసభ్యులు రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని పలు గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబంఅన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష యంగా..ఈరోజు రాయపర్తి మండలంలోని ,మొరిపిరాల, కృష్ణపురం వాంకుడోత్ తండా, పోతిరెడ్డిపల్లి,జింకురాం తండా, ఎర్రకుంట తండా,గన్నారం,రాగన్న గూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి టెంకాయలు కొట్టి ప్రారంభించిన..వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఆయన అన్నారు,వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి రూ. 2389,సాధారణ రకానికి



రూ.2369 మద్దతు ప్రభుత్వం ఇస్తుందని అన్నారు, రైతుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, చారిత్రాత్మకంగా ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు,రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు రైతు భరోసా అందిస్తుందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో..స్థానిక గ్రామ సర్పంచులు మరియు బ్లాక్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్ మండల అధ్యక్షుడు, ఈదులకంటి రవీందర్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,మార్కెట్ కమిటీ సభ్యులు మండల ముఖ్య నాయకులు స్థానిక రైతులు మార్కెట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## టేకులగూడెం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఏప్రిల్23(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

కాజిపేట్ మండల్,టేకులగూడెంలో రైతుల సౌకర్యార్థం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, కేఆర్.నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్,జంగా.రాఘవరెడ్డి, ఆధ్వర్యంలో టేకులగూడెం లో ప్రారంభించిన,( పి.ఐ.సి)ఇంచార్జి, సునీల్ కుమార్, మాజీ(పి.ఎ.సి.ఎస్)డైరెక్టర్, లింగం.నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్,తొట్ల.రాజు యాదవ్, వారు మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం ప్రతీ వరి ధాన్యం గింజను కొనుగోలు చేస్తుందన్నారు.ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం సన్నపు వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా అందిస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి తక్కువ రేటుకు ధాన్యాన్ని అమ్ముకొని నష్టపోవద్దని కోరారు. ఈ వరి



దాన్య కొనుగోలు కేంద్ర ప్రారంభో త్సవం,కాం ్యక్రమంలో ,పి.ఐ.సి,ఇంచార్జి,సునీల్ కుమార్,మాజీ(పి.ఎ.సి.ఎస్)డైరెక్టర్, లింగం.నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్,తొట్ల.రాజు యాదవ్ సీనియర్,కాంగ్రెస్,నాయకులు,తౌట్ రెడ్డి. జగదీష్వర్ రెడ్డి, బండి.రాజు, ఆదిరాల.సత్యం, మియాసాబ్, దర్గా,సీఈఓ, జ్ఞానేశ్వర్ రెడ్డి, కాజిపేట్ మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్,సంతోష్,ఏ.ఈ.ఓ,సంధ్యారాణి, వినోద్, వెంకటరమణ,సెంటర్,ఇంచార్జి,జూలూరి.రాజు, ఆత్మ, బండి. విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ బడి అనుమతి రద్దు

**ధర్మసాగర్ ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)**

:గ్రామంలో ప్రైవేటు బడి అనుమతులు రద్దు చేయాలని విద్యాశాఖకు గ్రామపంచాయతీ పక్షాన సిఫారసు చేస్తున్నట్టు ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక స్పష్టం చేశారు. ప్రైవేటు బడులకు పిల్లల్ని పంపితే ప్రభుత్వ రాయితీల్లో కోత విధిస్తామని హెచ్చరించారు.ఈ మేరకు గ్రామపంచాయతీ పాలకవర్గం కూడా తీర్మానం చేసిందని చెప్పారు.గురువారం ముప్పారం ప్రాథమిక పాఠశాలలో జరిగిన పిల్లలు తల్లిదండ్రుల సమావేశంలో సర్పంచ్ రేణుక ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వ బడిలో విద్యార్థుల పెంపు కోసం ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వార్డుల వారిగా ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి చదివే విద్యార్థుల జాబితాను తయారు చేయడంతో పాటు ప్రైవేటు బడులకు వెళ్లే వారిని గుర్తిస్తున్నామని,ఒకవేళ వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రైవేట్ బడులకు పంపిస్తే గ్రామంలో పెన్షన్లు రేషన్,ఇందిరమ్మ ఇళ్లు ఇతరత్రా ప్రభుత్వ పథకాలను నిలుపుదల చేస్తామని హెచ్చరించారు.మొదటి దశలో ప్రైవేటు పాఠశాలకు నోటీసులు ఇవ్వడంతో పాటు మండల జిల్లా విద్యాశాఖ అధికారులకు కూడా ప్రైవేట్ బడిని గ్రామం నుంచి ఎత్తివేయాలని కోరనున్నట్లు రేణుక వివరించారు.ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే యూనిఫాం పుస్తకాలు షూస్ తో సహా ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతలు,సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఇంటింటికీ వెళ్లి వివరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, వార్డు సభ్యులు శ్వేత సాగర్, ఎతిరాజుల శోభ మల్లయ్య, గోకుల ప్రణీత సలీం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లలిత యాగం

**ఏప్రిల్23(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో 2026 శ్వేతారకు గణపతి స్వామి వారి 28వ కల్యాణ వసంతోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు దేవాలయంలో అత్యంత వైభవంగా వరంగల్ రాజరాజేశ్వరి దేవాలయ ప్రధాన అర్చకులు ఎల్లంబట్ల లక్ష్మీ మూర్తి శర్మ స్వయంగా పాల్గొని యాగాన్ని నిర్వహించారు. విశేషంగా సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు రమాదేవి సులోచన సీనమ్మ సుజాత రజిత, కవిత,విజయకోటి, ఉమాదేవి, శ్రావణి,భాగ్యలక్ష్మి ్మ,మమత,సునీత, మంజుష, అన్నపూర్ణ, జయమ్మ, ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్, చొక్కారపు.శ్రీనివాస్, మహేష్ రెడ్డి వెంకట సాయి, తేజ శ్యాంసుందర్, శ్రీకర్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 24వ తేదీ నాటి కార్యక్రమాలు



ఉదయం 6 గంటలకు స్వామివారికి నవవిధఫల రసం 108 కళాశాల తో మహా ఘటాభిషేకం,స్థాపిత దేవత మూర్తుల మూలమంత్ర హవనాలు అనంతరం భక్తులచే సామూహిక అష్ట వినాయక స్తోత్ర పారాయణం చతుర్ షష్టి పూజ సాయంత్రం 6:30 నుండిశ్వేతార్క గణపతి స్వామి వారి మహా కళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం గానాపత్య యోగ పట్టాభిషేకము నిర్వహించబడును అనంతరం ముంజల సేవ నిర్వహిస్తారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్,అయినవోలు.వెంకటేశ్వర శర్మ తెలిపారు

## వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్త

**ఏప్రిల్23(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

ఏప్రిల్ 24 నుండి జూన్ 11,2026 వరకు (సుమారు 4849 రోజులు) పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించారు. విద్యార్థులు మధ్యాహ్నం 12 నుండి 4 గంటల మధ్య బయట తిరగకపోవడం, పుష్కలంగా నీరు తాగడం, చెరువులు,కాలువల జోలికి వెళ్లకపోవడం తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండటం ద్వారా ఎండ వేడి నుండి సురక్షి తంగా ఉండాలి. వేసవి సెలవుల్లో విద్యార్థులు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు,ఎండ దెబ్బ నుండి రక్షణ, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో (ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు) బయట ఆడుకోవడం లేదా తిరగడంమానుకోవాలి.చెరువులు, నదులు, బావులు, కాలువల్లో స్నానాలకు వెళ్లడం చాలా ప్రమాదకరం, కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. తగినంత నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. బయట అమ్మే పానీయాలు, కలుషితమైన ఆహారానికి దూరంగా ఉండాలి. సెలవుల్లో కూడా ఉదయం, సాయంత్రం చదువుకోవడానికి, కొత్త నైపుణ్యాలు (చిత్రలేఖనం, ఆటలు) నేర్చుకోవడానికి సమయాని ్న,కేటాయించాలి.తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో, ఏం చేస్తున్నారో నిరంతరం పర్యవేక్షి ంచాలి




## అనాథలకు అమ్మలా మిషన్వాత్సల్య పథకం

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



జిల్లామహిళా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకుమండలములోని ఆయా గ్రామాల్లో 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల అనాథలు ఎవరైనా వుంటే వారికి ప్రభుత్వం తరఫున మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు4వేరూపాయల స్కాలర్ షిప్ వస్తుందని,18నుండి 23 సంవత్సరాల వయస్సు గలిగిన వారికి ప్రభుత్వం తరఫున సహాయం అందజేస్తారని మండల విస్తరణ అధికారి అనుష తెలిపారు.అనాథలు అనగా తల్లి,తండ్రి మరణించి గానీ,పిల్లల్ని వదిలేయడం గాని జరిగితే వీరు నేరుగా గ్రామములో యున్న ఆంగన్ వాడి కేంద్రములో లేదా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.

## జిల్లా యువజన క్రీడల శాఖ అధికారికి శుభాకాంక్షలు తెలియజేసిన బండారి.సంతోష్,

**ఏప్రిల్23(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**



హనుమకొండ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డి.వై.యస్.ఓ. కొత్త.ప్రశాంత్ కి, హనుమకొండ కిక్ బాక్సింగ్ అసోషియేషన్ ప్రెసిడెంట్, బండారి.సంతోష్,సెక్రెటరి,యస్.తిరుపతి, పుష్ప,గుచ్ఛం,శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ సంఘం సభ్యులు పి.దినేష్,తేజ,ఏ.గణేష్,తేజ లు పాల్గొన్నారు.

## ముప్పారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

**ధర్మసాగర్ ఏప్రిల్ 23( ప్రభాతవార్త):**



ముప్పారంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం గ్రామ సర్పంచ్ రేణుక ప్రారంభించారు.గత వారం రోజుల్ నుండి వరి ధాన్యం దిగుబడులు పెరుగుతున్నడంతో గ్రామ శివారులోని కస్తూర్బా పాఠశాల ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ ఈ సీజన్ లో ధాన్యం దిగుబడులు ఆశించిన స్థాయి కంటే ఎక్కువగా పెరుగుతున్నాయని చెప్పారు.గ్రామంలో పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసే విధంగా ఐకెపి సెంటర్లను అందుబాటులో ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్,వార్డు సభ్యులు శ్వేత సాగర్,శోభ మల్లయ్య,ప్రణీత సలీం,మాజీ సర్పంచులు గొల్లపల్లి వెంకట్రాజం,గోనెల సమ్మక్క రాజన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,రమేష్ రెడ్డిలతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు




## రేవంత్ సర్కార్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టు

### మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ధ్వజం

వర్ధన్నపేట/ఏప్రిల్ 23 ప్రభాత వార్త

జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోలుకోలేని దెబ్బ అని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పేర్కొన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ని ఎం.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

**డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి**

పాలన చేతకాకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ డ్రామాలకు తెరలేపారని ఆరూరి రమేష్ విమర్శించారు. కేవలం రెండు పిల్లర్లు కుంగిపోతే, మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టే కూలిపోయిందంటూ గత రెండేళ్లుగా అసత్య ప్రచారంతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయంగా కేసీఆర్‌ను ఎదుర్కోలేకనే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

**తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం**

కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ వ్యవసాయ రంగం సస్యశ్యామలమైందని, ఇది ఈ ప్రాంత రైతాంగానికి ఒక వరప్రదాయని అని రమేష్ గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ తెలంగాణను దేశానికే దిక్సూచిగా మార్చారని కొనియాడారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రాజెక్టుపై బురదజల్లడం రేవంత్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని అన్నారు.

**బహిరంగ చర్చకు సిద్ధమా?**

రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డికి కనీస అవగాహన లేదని ఆరూరి రమేష్ ఎద్దేవా చేశారు. తెలంగాణ అప్పులు , జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. హైకోర్టు తీర్పుతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకుని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.

బీఆర్ఎస్ పార్టీపై కానీ, కేసీఆర్ పాలనపై కానీ ఇకనైనా తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి తన పనితీరును మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఆరూరి రమేష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్,మండల పార్టీ అధ్యక్షుడు తుల్లా కుమారస్వామి,కౌన్సిలర్స్ గుజ్జ వీర రాఘవ రావు,తిరుపతి సురేష్,మాజీ సొసైటీ ఛైర్మన్ వనంరెడ్డి,సంపత్ , సుభాష్,శ్రీధర్,నవీన్,పూజారి రఘు,కంజర్ల రవి,మాజీ కౌన్సిలర్ రవీందర్, కొండేటి శ్రీనివాస్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ ఏప్రిల్23 ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడిటేషన్ లు అందజేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్,అక్రిడిటేషన్ కమిటీ ఛైర్ పర్సన్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం నమోదు చేసుకున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రయత్నించాలని ఆమె సూచించారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026 28 సంవత్సరానికి నూతన కార్డులు జారీచేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయడానికి ప్రతిపాదించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆమె పేర్కొన్నారు.ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జర్నలిస్టులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని జర్నలిస్టులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ ప్రేమలత,వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాన్ రామచందర్,మెండు రవీందర్,దొంతు నవీన్,బో డిగ శ్రీనివాస్,మట్టా దుర్గాప్రసాద్,కోదాటి గోపాలకృష్ణ,పల్లెల సోమేశ్వర్,హుస్సేన్ పాషా బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.



## వర్ధన్నపేట ప్రజలకు అందుబాటులో కి డయాలసిస్ సేవలు

### ఏరియా ఆసుపత్రికి 7 పడకల సెంటర్ మంజూరు

వర్ధన్నపేట/ఏప్రిల్ 23 ప్రభాత వార్త

వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. నియోజకవర్గ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి 7 పడకల డయాలసిస్ సెంటర్ మంజూరైంది. వర్ధన్నపేట ఎమ్మెల్యే, కె.ఆర్ నాగరాజు ప్రత్యేక కృషితో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన వైద్య సేవలను స్థానికంగానే అందించాలనే లక్ష్యంతో ఈ సదుపాయం త్వరలో అందుబాటులోకి రానుంది.

**ఎమ్మెల్యే దూరదృష్టికి ప్రభుత్వ స్పందన**

వర్ధన్నపేట పట్టణంలోని 100 పడకల ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా, డయాలసిస్ సెంటర్ అవశ్యకతను ఎమ్మెల్యే నాగరాజు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కిడ్నీ రోగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రజా ప్రభుత్వం, తక్షణమే స్పందించి ఈ కేంద్రాన్ని మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన ప్రాధాన్యతని డయాలసిస్ సెంటర్ మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఆయన నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

**రోగులకు తప్పనున్న దూర భారాలు**

ప్రస్తుతం వర్ధన్నపేట పరిసర ప్రాంతాల్లోని కిడ్నీ రోగులు డయాలసిస్ కోసం వరంగల్ లేదా హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇది పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర ఆర్థిక భారంతో పాటు శారీరక శ్రమకు దారితీస్తోంది. స్థానికంగా సెంటర్ అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణ సమయం ఆదా అవడంతో పాటు రవాణా ఖర్చులు తగ్గడమే కాక ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత సేవలు అందనున్నాయని 7 పడకల సామర్థ్యంతో రోజువారీగా పలువురు రోగులకు చికిత్స అందించే అవకాశం ఉంటుందని అన్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

డయాలసిస్ సెంటర్ మంజూరు కావడంపై నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా కిడ్నీ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే నాగరాజు చొరవ వల్ల తమ కష్టాలు తీరుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





## మక్కా రైతుకు తప్పని కన్నీటి కష్టం మార్క్ ఫెడ్ అధికారుల నిర్లక్ష్యమే శాపమా?

**నిర్లక్ష్యం నీడలో ఆరుగాల కష్టం.. చినుకు పడితే అన్నదాత విలవిల**

వర్ధన్నపేట/ఏప్రిల్ 23 ప్రభాత వార్త

ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు, ఆకాశం మేఘావృతమై కనిపించడంతో రైతు గుండె ఆగుతోంది.వర్ధన్నపేట మండలం ఇల్లంద మార్కెట్ యార్డులో అమ్ముకుందామని తెచ్చిన మక్కలు (మొక్కజొన్న) అధికారుల నిర్లక్ష్యం వల్ల కాంటాలు అయిన ఒకవైపు సకాలంలో లారీల ఏర్పాటు లేకపోవడం, మరోవైపు అకాల వర్ష సూచనలతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

**కుప్పలుగా మక్కలు.. కదలని లారీలు**

మార్కెట్ యార్డులో వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో సుమారు 80 మంది హమాలీలు నిత్యం శ్రమిస్తూ కాంటాలు పెడుతున్నప్పటికీ, ఆ గింజలను గోదాం లకు తరలించడంలో మార్క్ ఫెడ్ అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంటా అయిన బస్తాలు యార్డులోనే మూలుగుతున్నాయి. ట్రాన్స్‌పోర్ట్ సజావుగా సాగి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, కేవలం లారీల కేటాయింపులో జరుగుతున్న అలసత్వమే రైతులకు శాపంగా మారిందని కనీసం రైతులను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కళ్లముందే బస్తాల్లో నింపి ఉంచడంతో చూడలేకపోతున్నామని , కాంటాలు జరుగుతున్నాయి కానీ బస్తాలు తరలించడానికి లారీలు రావడం లేదు. అధికారుల నిర్లక్ష్యానికి అకాల వర్షాలు వస్తే మా పంట నీటిపాలు కావాల్సా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిరుజల్లులు పడుతుండడంతో.. పరదాలకై పరుగులు పెడుతున్న రైతులు**

నేడు అకస్మాత్తుగా కురిసిన చిరుజల్లులతో రైతులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కాంటా పూర్తయిన బస్తాలను కాపాడుకోవడానికి, తడవకుండా ఉండటానికి రైతులు పరదాల కోసం అల్లాడారు. కాంటాలు అయి కుప్పలుగా ఉన్న బస్తాలకు పరదాలు లేకపోవడంతో కిరాయి పరదాలకై రైతులు పరుగులు పెట్టారు. ఒక వైపు వరి ధాన్యం అయి కళ్లాలవద్ద ఉన్న ధాన్యానికి సైతం పరదాల కోసం రైతులు ఆందోళన చెందారు. ధాన్యాన్ని మార్కెట్ లోకి తేవాలంటే మార్కెట్ మొత్తం మొక్కజొన్న లతో నిండి ఉండడం తో కల్లాలవద్దనే కుప్పలు అరబోసి ఉన్నాయి ఇటు మక్కలు పోవు మా వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం కాదని అనుకుంటున్నారు రైతులు.

**జిల్లా కలెక్టర్ ,స్థానిక ఎమ్మెల్యే గారు.. ఇకనైనా స్పందించండి**

రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ సత్య శారద అయిన స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అయిన తక్షణమే స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ తీసుకొని నిలిచిపోయిన బస్తాలను తరలించడానికి అదనపు లారీలను ఏర్పాటు చేయించాలని రైతులు కోరుతున్నారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న మార్క్ ఫెడ్ అధికారులపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలనిఅన్నదాత కంట కన్నీరు రాకముందే అధికార యంత్రాంగం కదిలి, రైతులకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం.

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

గీసుగొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోని ఎల్కుర్తి హవేలీ గ్రామంలో ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి నూతన గృహ నిర్మాణ భూమి పూజ, గృహప్రవేశ, చలివేంద్ర ప్రారంభోత్సవం లాంటి కార్యక్రమాలలో ఈరోజు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూపేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఏజెన్సీ ద్వారా ఇళ్ల నిర్మాణం నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి, లబ్ధిదారులకు శాలువాలతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఇల్లు కట్టుకోలేని ఆర్థిక ఇబ్బందులో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి,ఏజెన్సీ ద్వారా ఇల్లు కట్టి ఇస్తున్న10 నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేద ప్రజలకు అండగా ఏజెన్సీ ద్వారా నూతన ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇస్తున్నా మన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.



# మీ కాళ్లు మొక్కుతాం..! మా సమ్మెను అడ్డుకోవద్దు..!!

## - ఆర్టీసీ డిపోవద్ద కార్మికుల ఆవేదన

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో జనగామ జిల్లాకేంద్రంలో గురువారం అత్యంత ఉద్వేగభరితమైన, హృదయ విదారక దృశ్యాలు చోటుచేసుకున్నాయి. తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న తమను అడ్డుకోవద్దని కోరుతూ ఒక ఆర్టీసీ కార్మికుడు పోలీసుల కాళ్లపై పడి ప్రాధేయపడటం అందరినీ కలచివేసింది. జనగామ ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు రెండోరోజు శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్నారు. అయితే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రైవేట్ డ్రైవర్లు, కండక్టర్లను పిలిపించి,



భారీపోలీస్ బందోబస్తు మధ్య బస్సులను బయటకు తీసే ప్రయత్నం చేసింది.

**- పోలీసుల కాళ్లు మొక్కిన కార్మికుడు..:**

డిపో నుండి ఒక్కో బస్సు బయటకు వెళ్లే క్రమంలో ప్రతీబస్సుకూ రక్షణగా ఒక కానిస్టేబుల్‌ను కేటాయించి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తమ సమ్మెను నీరుగార్చేందుకు యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలను చూసి కార్మికులు తీవ్ర ఆవేదన చెందారు. ఈ క్రమంలో ఒక కార్మికుడు ఒక్కసారిగా అక్కడే ఉన్న పోలీసుల కాళ్లపైపడి, "అయ్యా.. మీ కాళ్లు



మొక్కుతాం, మా పొట్ట కొట్టకండి.. మా సమ్మెను అడ్డుకోవద్దు" అంటూ కన్నీళ్లతో ప్రాధేయపడ్డారు. కార్మికులను పోలీసులు పక్కకు నెట్టివేసి బస్సులను పంపించే ప్రయత్నం చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ జీవనోపాధికోసం తాము చేస్తున్న పోరాటంలో పోలీసులు జోక్యం చేసుకోవడంపై కార్మిక సంఘాల నేతలు మండిపడుతున్నారు. ప్రస్తుతం జనగామ డిపో పరిసరాల్లో పోలీసుల బందోబస్తు మధ్య బస్సు సర్వీసులు నడుస్తున్నాయి.

# మండే ఎండలు.. కరువైన వైద్యశిబిరాలు..!

## - డీఎం అండ్ హెచ్ఓ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**జనగామ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో ఎండలతీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతకొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు 40డిగ్రీల సెల్సియస్‌ను దాటుతున్న నేపథ్యంలో వడదెబ్బ ప్రమాదం పెరుగుతోంది. అయితే ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజలకు తక్షణ వైద్యసహాయం అందించాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డీఎం అండ్‌హెచ్‌ఓ) తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, మార్కెట్ ప్రాంతాలు వంటి రద్దీప్రదేశాల్లో కనీసం తాత్కాలిక వైద్యశిబిరాలు కూడా ఏర్పాటు చేయకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ఎండతీవ్రత కారణంగా అనారోగ్యానికి గురవుతున్న ప్రయాణికులు, కూలీలు, వృద్ధులు వెంటనే వైద్య సహాయం పొందలేక ఇబ్బందులు



పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇక ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా అవసరమైన అత్యవసర మందులు అందుబాటులో లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వడదెబ్బ తగిలిన వారికి ఇవ్వాల్సిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గ్లూకోజ్ బాటిళ్ల సరిపడా లేవని బాధితులు వాపోతున్నారు. ఇది ఆరోగ్య వ్యవస్థలో ఉన్న లోపాలను బహిర్గతం చేస్తోంది. గతంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా నిర్వహించిన సమీక్షా సమావేశంలో వడదెబ్బ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అవి క్షేత్రస్థాయిలో అమలుకావడంలేదని ప్రజలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. ప్రణాళికలు కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు కొన్ని ముఖ్యమైన డిమాండ్లను ముందుకు తెస్తున్నారు. రద్దీప్రాంతాల్లో వెంటనే తాత్కాలిక వైద్యకేంద్రాలను ఏర్పాటు చేయాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో గ్లూకోజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. అదేవిధంగా వడదెబ్బ లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుత జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు తక్షణమే జోక్యం చేసుకుని పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎండల తీవ్రత ఇంకా పెరిగే అవకాశమున్న నేపథ్యంలో, అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల ప్రాణాలకు ముప్పు తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# మున్సిపల్ ఆదాయం పెంచాలి- ఆస్తిపన్ను వసూళ్లలో లక్ష్యాన్ని చేరుకోవాలి

**- మున్సిపాలిటీ పరిపాలనలో మార్పురావాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పారిశుద్ధ్య కార్యక్రమాల్లో మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే అంశాల్లో జనగామ మున్సిపాలిటీ ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మునిసిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణితో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మున్సిపల్ కార్యాలయంలోని ప్రతి విభాగాలకు సంబంధించిన అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో గల మ్యూటేషన్, సక్సెషన్స్, ఎల్ఆర్ఎస్, తదితర వివరాలకు సంబంధించిన పూర్తి వివరాలను సెక్షన్ల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణంలో ప్రతీవార్డు



పరిశుభ్రంగా ఉండాలన్నారు. మ్యాపింగ్ ప్రకారంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాలన్నారు. పట్టణంలోని 30వార్డులకు గాను 30చెత్త సేకరణ వాహనాలు ఉండాల్సిందేనని కలెక్టర్ స్పష్టంచేశారు. పారిశుద్ధ్య వాహనాలకు ఖచ్చితంగా గూగుల్‌రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి వివిధ పనుల నిమిత్తం ఉపయోగించే అన్ని పరికరాలు అందుబాటులో ఉండాలన్నారు. ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ వసూలుచేసే అంశంలో ప్రభుత్వ నియమనిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అక్రమనిర్మాణాల విషయంలో తనిఖీలు చేపట్టాలన్నారు.

**- మున్సిపాలిటీ పరిపాలనలో మార్పురావాలి..: మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి**

జనగామ మున్సిపాలిటీ పరిపాలనలో మార్పులు రావాలని తెలిపారు. అనుమతులు లేనిదే ఏ భవన నిర్మాణం కూడా జరగకూడదన్నారు. అలాగే వీధి దీపాల నిర్వహణలో ఎప్పటికప్పుడు



వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రకటనలకు సంబంధించి అన్నిరకాల వర్గాల నుంచి పన్నులను పక్కాగా వసూలు చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్‌శాఖ మేనేజర్ రాములు, వార్డు అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, బిల్‌కలెక్టర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## కలెక్టరేట్ ప్రాంగణంలో అనధికారిక వాహనాలు..

**- తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశం**

**- నిర్ణీత గడువులోగా తీయకపోతే బయటకు తరలిస్తామని హెచ్చరిక**

**జనగామ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) ప్రాంగణంలో అనధికారికంగా పార్క్‌చేసిన వాహనాలను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. కార్యాలయ భద్రత, క్రమశిక్షణ ప్రాంగణ నిర్వహణను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టరేట్ హెచ్-నావారింటెండెంట్ సిహెచ్.రజిత గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కలెక్టరేట్ ఆవరణలో చాలాకాలంగా నిలిపి ఉంచిన అణధికారిక వాహనాల జాబితాను ఇప్పటికే సిద్ధంచేశామని ఆమె తెలిపారు. సంబంధిత వాహన యజమానులు తమ వాహనాలను ఈనెల 24వ తేదీ (శుక్రవారం) సాయంత్రంలోపు తప్పనిసరిగా అక్కడి నుండి తరలించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా వాహనాలను తొలగించని పక్షంలో, ఈనెల 25వ తేదీ (శనివారం) నాడు క్రేన్లు, టోయింగ్ యంత్రాల సహాయంతో వాటిని బయటకు తరలిస్తామని ఈసందర్భంగా హెచ్చరించారు. అలా తొలగించిన వాహనాలను ఐడీఓసీ ప్రాంగణం వెలుపల ఉంచుతామని, దీనివల్ల కలిగే నష్టానికి యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వాహన యజమానులు తక్షణమే స్పందించి, అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఆ రహదారిపై ప్రయాణం నరకప్రాయం..!

**- బచ్చన్నపేట-చేర్యాల రహదారిపై నిలిచిన పనులు**

**- పట్టించుకోని కాంట్రాక్టర్.. ప్రయాణీకుల ఇబ్బందులు**



**బచ్చన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట నుంచి చేర్యాలకు వెళ్లే జాతీయ రహదారి ప్రస్తుతం వాహనదారుల పాలిట మృత్యుపాశంగా మారింది. అధికారుల పర్యవేక్షణలోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తోడై ప్రయాణికులు ప్రతినిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ నుండి కొడవటూర్ కమాన్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డుపూర్తిగా ధ్వంసమైంది. రహదారి విస్తరణలో భాగంగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్, పనులను మధ్యలోనే వదిలివేయడంతో ఈ దుస్థితి నెలకొంది. రోడ్డంతా పెద్దపెద్ద గుంతలు పడటంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయపడుతున్నారు. భారీ వాహనాలు వెళ్తున్నప్పుడు లేస్తున్న దుమ్ము కారణంగా వెనుక వచ్చే వాహనదారులకు దారి కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. పనులు ఆగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నా సంబంధితశాఖ అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రతినిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ కీలకమైన రహదారిపై తక్షణమే పనులు ప్రారంభించాలని, ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి గుంతలను పూడ్చి రోడ్డును పునరుద్ధరించాలని బాధితులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ప్రజా పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం

**-రైతులపై అవగాహన లేని ముఖ్యమంత్రి**
**-మక్కల కొనుగోలు వేగవంతం చేయాలి**
**-రైతులు,బిఆర్ఎస్ శ్రేణులు డిమాండ్**

నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త





ప్రజా పాలన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ భాను సారంగపాణి అధ్యక్షతన రైతులతో కలిసి మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ధర్నాకు హాజరైన నల్లబెల్లి మాజీ జెడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులపై వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి పరిపాలన వల్ల మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి పదవిలో ఉన్నా లేనట్టే కనిపిస్తుందని ఆమె దుయ్యబట్టారు. మొక్కజొన్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతు పండించిన పంట ఎకరానికి 25 కింటన్ల మొక్కజొన్నలు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం చేతకాని ప్రభుత్వానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. మిగతా మొక్కజొన్న దళారీలకు అమ్ముకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించడం బాధాకరమన్నారు. మొక్కజొన్న రైతు కంటతడి పెట్టుకోవడం బాధాకరమని అన్నదాతకు కంటినీరు వస్తే అది ప్రభుత్వ పతనానికి నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యవసాయంపై అనుభవం అవగాహన లేకనే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలు కల్పించి ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేశారని గుర్తు చేశారు. అన్నదాతలు కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి చెప్పులు అరిగేలా తిరుగుతూ ఎండను సైతం లెక్కచేయకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద 35వేల బస్తాలు తరలింపుకు సిద్ధంగా ఉన్న లారీలు లేక రైతులు గత 20 రోజుల నుండి ఇబ్బంది పడుతున్న ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆమె సూటి ప్రశ్న వేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత వ్యవసాయ శాఖ ఈ సమస్యపై దృష్టి పెట్టి కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలని తరలించాలని లేనిపక్షంలో రైతులకు అండగా రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మరిన్ని ధర్నాలు రాస్తారోకాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, మామిండ్ల మోహన్ రెడ్డి రాజారామ్, గండు శ్రీధర్, క్యాతం శ్రీనివాస్, వివిధ గ్రామాల రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నర్సంపేట ఎస్ఐ సస్పెండ్

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



నర్సంపేట ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న రవికుమార్‌ను సస్పెండ్ చేయడంతో నర్సంపేటలో కలకలం రేగింది. నర్సంపేట ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ పలు కేసులలో తప్పుడు రిపోర్టులతో పాటు పోలిస్టేషన్‌కు వచ్చే బాధితులను ఇబ్బంది పెట్టేవాడని పోలీసుల విచారణ తేలడంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నర్సంపేటలో విధుల్లో చేరినప్పటి నుంచి ఎస్ఐ రవికుమార్ వివాదస్పదుడుగానే ఉన్నాడని పలు కేసులలో బాధితులను డబ్బుల కోసం ఇబ్బంది పెట్టేవాడని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆయన ప్రవర్తన తీరుపై విచారణ చేపట్టిన అధికారులు సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

నర్సంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మున్సిపల్ కమిషనర్ భాస్కర్ గురువారం సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు 100 హాజరయ్యే నగదు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఐ. రామకృష్ణ అందించే నగదు బహుమతిని కమిషనర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. హాజరు శాతాన్ని పెంచడానికి ప్రధానోపాధ్యాయులు చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన బటర్ఫ్లై గార్డెన్ ఆయన సందర్శించి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐ రామకృష్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

నల్లబెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



కర్తవ్య నిర్వహణలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒక చోటు నుండి మరొక చోటికి బదలి తప్పనిసరి అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న వి గోవర్ధన్ బదలిపై మరోచోటికి వెళుతుండగా ఆయనను బిఆర్ఎస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ మండలంలోని రాజకీయాలకు అతీతంగా కర్తవ్య నిర్వహణ దేహంగా ప్రజలందరినీ కలుపుకొని అనేక సమస్యల పరిష్కారం వైపు అవగాహన కల్పించి అందరికీ గుర్తుండి పోయాలా ఎస్సై గోవర్ధన్ సార్ మెదలడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, చెట్టుపల్లి మురళీధర్, కొత్తపెల్లి కోటిలింగా చారి, గుమ్మడి వేణు, మామిండ్ల మోహన్ రెడ్డి, కస్తూరి రవీందర్, మచ్చిక రవీందర్, పల్నాటి మూర్తి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్మికుడికి రక్షణ చట్టాలు కల్పించాలి

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త




ప్రతి కార్మికుడికి రక్షణ చట్టాలు కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలో సివిల్ సప్లై గోదాం ప్రాంగణం యందు నర్సంపేట కార్మికుల అధ్యక్షులు బక్కెర కిషోర్ అధ్యక్షతన కార్మికుల సమక్షంలో 141వ మేడే వర్థిల్లాలి గోడపత్రిక ఆవిష్కరణ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని ముందస్తు 141వ మేడే వర్థిల్లాలి గోడపత్రిక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ మే డేను జయప్రదం చేయాలని ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకను పూర్తి బాధ్యతతో కార్మికులకు పిలుపునిచ్చారు. 1886 సంవత్సరంలో మే 01న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల పోరాటంలో ప్రభుత్వ ఆదేశాలతో పోలీసుల ఎదురుకాల్పులో ప్రపంచ కార్మిక రక్షణ చట్టాల ఉద్యమంలో రక్తపు మడుగులలో ఎర్రటి గుడ్డలను ఎర్రజెండాలుగా చేతబట్టి ప్రాణాలను లెక్క చేయక మృతి చెందిన 8 మంది ఉద్యమనేతలకు ఉద్యమ వందనాలతో ప్రపంచ కార్మికుల రక్షణ కోసం పుట్టిన మేడే వర్థిల్లాలని ప్రపంచ కార్మికులారా ఏకంకండి నినాదాలతో శాంతి మార్గంలో సంతాపం తెలుపుతూ కార్మిక శ్రమదోపిడిలో కార్మికుల రక్షణ చట్టాలతో చేయి చేయి కలుపుతూ మొదలైన ఉద్యమం కార్మికుల ఉద్యమం మే డే అంటు ప్రపంచ కార్మిక లోకానికి 141వ సంవత్సరపు పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. మేడే పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్మికుడు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కార్మిక వర్గాన్ని ఆజ్ఞాపించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను గత ప్రభుత్వాలు ప్రైవేటు వ్యాపారస్తులను పెట్టుబడుదారులకు అనుకూలంగా మారుస్తూ కార్మిక హక్కులను ఎండ కడుతున్నారని కార్మికుడి శ్రమ దోపిడి వివరిస్తూ ప్రతి కార్మికుడికి 08 గంటల పని 08 గంటలు విశ్రాంతి 08 గంటల వినోదంకై సమయాన్ని కల్పించాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కార్మికుల కోసం పోరాడాలని కోరారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే పోరాటయోధుల స్ఫూర్తిని వివరిస్తూ అన్ని గ్రామాల నుండి పట్టణాలలో ఎర్రజెండాలు సభలు సమావేశాలు ర్యాలీలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బికేఎస్‌యు జిల్లా కార్యదర్శి అక్క పెల్లి రమేష్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందుల సాంబయ్య, బ్యూటీ కుమార్, బక్కెర కిషోర్, రాజు, రమేష్, మహేందర్ మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. గురువారం నర్సంపేట ఆర్టీసీ బస్సు డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపిన సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎలకట్టి రాజేందర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కార్మికులకు ఇవ్వాల్సిన రెండు పీఆర్సీలను ఇస్తామని ఆర్టీసీ కార్మికులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధమైన వసతులు కల్పిస్తున్నాము అవి ఆర్టీసీ కార్మికుల కూడా వర్తింప చేస్తామని ఎన్నికల హామీని ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీలను ఇప్పటివరకు అమలు చేయకుండా ఆర్టీసీని ప్రైవేటీకరణ వైపు తీసుకువెళ్లే కుట్ర పూరితమైన విధానాలను అమలు చేస్తూ కార్మికులను మోసం చేసే ప్రయత్నాలు చేస్తా ఉంటే అనేక పర్యాయాలు ప్రభుత్వంతో చర్చలు జరిపిన ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం మాకు సమయం ఇవ్వండి అని అనేక సందర్భాలు చెప్పి ఇప్పటివరకు సమస్యలు పరిష్కరించకపోవడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగి సమ్మె చేస్తా ఉంటే వారిని బెదిరింపులకు గురిచేస్తూ కార్మికులు ఆందోళనకు గురయ్యే విధంగా అధికారులు ప్రకటన చేస్తా ఉన్నారన్నారు. అలాంటి ప్రకటనలను విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి చొరవచూపి సమ్మెను విరమింప చేయాలని చెప్పి వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన్, ఆర్టీసీ జేఏసీ నాయకులు వేముల రవి, ఓరు గంటి కొమ్మాలు, గోలన కొండ వేణు, పులిశెట్టి రంగయ్య, డిఆర్ కుమార్ శ్రీలత, బిపి పుష్పలీల, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె

### సంఘీభావం తెలిపిన ఏఐటియుసి నాయకులు..

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికుల్ని ప్రభుత్వం లో విలీనం చేయాలని, ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలని, కార్మికులకు రావలసిన రెండు పీఆర్సీలను వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్లతో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె రెండో రోజు ఉద్రిక్తత పరిస్థితుల నడుమ కొనసాగింది .. ఆర్ టి సి కార్మికుల కు మద్దతుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరిమి రాజ్ కుమార్ మద్దతుగా పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు రెండో రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా డిపో ముందు కార్మికులతో కలిసి ధర్నాలో పాల్గొని డిపో నుండి బయటికి బస్సులు రాకుండా అడ్డుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని వెంటనే వీరిని చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు లేనియెడల ఏఐటీయూసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమితి వారి వెన్నంటే ఉండి వారికి పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించి వారి పోరాట



కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్,సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ ,జోసెఫ్ ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. భూపాలపల్లి డిపో వద్ద ఉద్రిక్తత.. భూపాలపల్లి ఆర్టీసీ డిపో వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమ్మెకు మద్దతుగా కార్మికులు నిరసన తెలుపుతుండగా, అవుట్సోర్సింగ్ కార్మికులను బలవంతంగా విధుల్లోకి తీసుకురావడాన్ని కార్మికులు తీవ్రంగా అడ్డుకున్నారు. విధులు నిర్వహించకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్న కాంట్రాక్టర్ల బెదిరింపులతో, పోలీసుల సాయంతో కార్మికులను వ్యాన్లలో తరలించడంపై ఆర్టీసీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





# ఆటో బోల్తా ఒకరి మృతి... ఇద్దరికి గాయాలు...

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 23:





పాఠశాలకు సెలవులు రావడంతో చెల్లను తీసుకెళ్లడానికి వచ్చి తిరుగు ప్రయాణంలో అక్క కానరాని లోకాలకు వెళ్లిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో గురువారం చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కోల సాత్విక మొగుళ్ళపల్లి మండలం లోని కొర్కిశాల ఆదర్శ పాఠశాలలో 9 తరగతి చదువుతుంది. వేసవి సెలవులు కావడం తో సాత్వికను తీసుకెళ్లేందుకు కోల సాన్విక తన భర్త అనిల్,అక్క ముదురుకోళ్ల స్వప్న తో కలిసి ఆటోలో మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల ఆదర్శ పాఠశాలకు రావడం జరిగింది. ఇంటికి వెళ్తున్న క్రమంలో మండలంలోని పర్లపల్లి గ్రామ శివారులో ఆటో అదుపుతప్పి బోల్తా పడి కోల సాన్విక అక్కడికక్కడే మృతి చెందింది. ఆటో ప్రయాణిస్తున్న మిగత వారికి గాయాలు కాగ వారిని 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:



భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కళ్యాణ లక్ష్మీ , షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. అమ్మాయిల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా కుటుంబాలపై భారం తగ్గించడమే ఈ పథకాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందిస్తాం అని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం ప్రజలకు ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# బాల్య వివాహన్ని అడ్డుకున్న అధికారులు

మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 23 :

మండల కేంద్రంలో బాల్య వివాహాన్ని చైల్డెన్ అధికారులు గురువారం అడ్డుకున్నారు. బాల్య వివాహం జరుగుతుందని విషయం తెలుసుకున్న చైల్డ్ లైన్ అధికారులు స్థానిక తహసీల్దార్ సునీత, ఎంపీడీవో సురేందర్, ఐసీడీఎస్ సుపర్వైజర్ రజీత, పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకోని విచారించగా పెళ్లికుమారుడికి వివాహ వయస్సు లేదని నిర్ధారించి వివాహన్ని అడ్డుకొన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఇరుకుంటుంబాలకు అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్ట ప్రకారం వివాహ వయసు బాలికకు 18 సంవత్సరాలు, బాలునికి 21 సంవత్సరాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అల కాకుండా మైనర్ వివాహం చేస్తే చట్టప్రకారం నేరం అన్నారు. తెలిసి తెలియని వయసు, పరిపక్వత సాధించని ఆలోచనలు గల వయసులో వివాహం చేస్తే భవిష్యత్తులో అనేక అనార్థలకు దారితీస్తుందని వివరించారు. కార్యక్రమంలో చైల్డన్ సిబ్బంది కళావతి, రామ్చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు..

### అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ చొరవ అభినందనీయం.

### ప్రారంభించిన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ ..

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో న్యాయవాదులు, కక్షిదారుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ గురువారం ప్రారంభించారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూదూర ప్రాంతాలనుండి కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదుల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ చొరవ చూపడం అభినందనీయం అన్నారు. సొంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన న్యాయవాది భూక్యా రమేష్ నాయక్, తిరుమలను



జడ్జి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు గంగరబోయిన రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, లేడీ జాయింట్ సెక్రటరీ కంప అక్షయ, లైబ్రరీ కార్యదర్శి ఆకినేపల్లి రవికుమార్, ట్రేసరర్ ఇందరపు శివకుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ ఎస్. నాగరాజ్, ఈ.సి మెంబెర్ రాయం రమేష్, లేడీ ఈ.సి మెంబెర్ మచ్చ వసంత, ఎ పీ పీ.అర్ద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదామని తెలిసినా....!

### విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో ఇండ్లను చేరడానికి తిప్పలు

### ఆర్ టి సి కార్మికుల సమ్మె తో ఇబ్బంది పడ్డ విద్యార్థులు

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 23 :** ఆర్ టి సి కార్మికుల సమ్మెతో బస్సు సర్వీసులు నిలిచిపోవడం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈనెల 23తేదీ నుండి అన్ని విద్యా సంస్థలకు సెలవులకు ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లేందుకు



తల్లిదండ్రులు ఇబ్బందులు పడ్డారు. పిల్లలకు సెలవులకు తోడు మండే ఎండలో బస్సులు కూడా లేకపోవడంతో గోస పడ్డారు. ఇండ్లకు చేరుకోవడానికి బస్సులు అందుబాటులో లేకపోవడం తో కొంత మంది స్వంత వాహనాలతో, మరికొంత మంది ప్రైవేటు వాహనాలల్లో పిల్లలను తీసుకెళ్లారు. ప్రమాదామని తెలిసిన కుడా ప్రైవేటు వాహనాలలో కిక్కిరిసిపోయిరు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంజెబిటిబి పాఠశాల గురువారం పిల్లలను ఇండ్లకు తీసుళ్లేందుకు తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు చూసి స్థానికులు చలించిపోయారు.

# లిఫ్ట్ ఇచ్చి మహిళపై అఘాయిత్యం చేసిన వ్యక్తి అరెస్ట్.

**టేకుమట్ల ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** లిఫ్ట్ ఇచ్చి మహిళపై అఘాయిత్యం చేసి, దొంగతనానికి పాల్పడిన నిందితుడిని గురువారం అరెస్టు చేసినట్లు చిట్యాల సిఐ మల్లేష్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఖుషి నగర్ జిల్లాకు చెందిన అమర్జిత్ సింగ్ (33) అనే వ్యక్తి వరి కోత యంత్రం డ్రైవర్ గా పనిచేస్తూ వివిధ రాష్ట్రాలలో సంచరి స్తుండేవాడు. ఈనెల 18 న జమ్మికుంట రైల్వే స్టేషన్ కు వచ్చి మద్యం సేవించి అనంతరం, వైన్ షాప్ ముందు నిలిపి ఉంచిన ఒక



మోటార్ సైకిల్ ను దొంగలించి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవరెడ్డి పేట గ్రామం వైపు బయలుదేరాడు. అదే రోజు రాత్రి రాఘవ రెడ్డి పేట సెంటర్ వద్ద టేకుమట్ల గ్రామానికి వెళ్లేందుకు లిఫ్ట్ కోసం ఎదురుచూస్తున్న ఓ మహిళను తన బండిపై ఎక్కించుకొని ఆరేపల్లి వైపు తీసుకెళ్లాడు. నిర్మానుష్య ప్రదేశంలో వాహనం ఆపి, ఆమెను చెట్ల పొదల్లోకి ఈడ్చుకెళ్లి భౌతిక దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఆమెపై బలవంతంగా లైంగిక దాడికి ప్రయత్నించగా, బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమె వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్ ను దొంగలించి పరారయ్యాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు. చిట్యాల సిఐ మల్లేష్ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టేకుమట్ల ఎస్సై అమూల్య, సిబ్బంది మహేందర్, వెంకటేష్, రామకృష్ణ లను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ అభినందించారు.

# రామచంద్రాపురం మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లపై విచారణ చేపడుతాం

బయ్యారం,ఏప్రిల్23,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన సొసైటి సబ్ సెంటర్‌లో మొక్కజొన్న కొనుగోళ్లపై అక్రమాలు జరిగినట్లు కొంతమంది పనిగట్టుకొని రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా రాజకీయ నాయకులు సబ్‌సెంటర్ ఎత్తివేసే విధంగా కుట్రలు చేస్తున్నారంటూ ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరుగలేదంటూ రైతుల ధాన్యం సాగు చేసే వారిని వ్యవసాయ శాఖ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని కొనుగోలు కేంద్రంలో రైతుల డిజిటల్ సేవా ద్వారానే మార్క్‌ఫెడ్ ద్వారా ధాన్యం విక్రయాలు చేపడుతున్నట్లు గ్రామ సొసైటి సీఈఓకు గురువారం వినతి అందజేసినట్లు గ్రామ సర్పంచ్ వనితమంగిలాల్, ఉప సర్పంచ్ తొట్టి కృష్ణలు తెలిపారు. దీనిపై జిల్లా సహకార సంఘం అధికారి వెంకటేశ్వర రావును వివరణ కోరగా మొక్కజొన్న కొనుగోలుపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి అక్రమాలు నిర్ధారణ జరిగితే మొదటగా సొసైటీ సీఈవోపై, ఇతర సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో దళారులు ధాన్యం పోసినట్లు, విక్రయాలు జరిపినట్లు మా దృష్టికి రాలేదన్నారు. దీనిపై మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి శ్యామ్‌ని వివరణ కోరగా కొన్ని మీడియాలలో రామచంద్రాపురం సొసైటి సబ్ సెంటర్లలో 21లారీల ధాన్యం కొనుగోలు అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చినట్టు మా దృష్టికి వచ్చిందని దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపిసంబందిత అధికారులు నివేదిక తయారుచేసి కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు. దీనిపై రామచంద్రాపురం గ్రామ రైతులు కొనుగోలు సెంటర్లో రాజకీయ కక్షతోనే కొనుగోలు కేంద్రం ఇక్కడ లేకుండా కుట్రలు జరుగుతున్నాయని కొనుగోలు కేంద్రం ఇక్కడ లేకుంటే దళారులు, సంబందిత రాజకీయ నాయకులు రైతులను ఇబ్బందులకు గురిచేసే అస్కారం ఉందని రైతులకు న్యాయం చేయాలని సొసైటి సీఈవోకు లిఖితపూర్వకంగా పిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి కృషిచేయాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్22,ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి పాలకులు చిత్తశుద్ధితో కృషిచేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు. ఈ నెల 30న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న విద్యాసదస్సు ఉ సంబందించి గురువారం బ్రహ్మణకొత్తపల్లి పాఠశాలలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిటిఎఫ్ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు అనేక సామాజిక సమస్యల పట్ల పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు విద్యారంగం పట్ల పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కేజి నుండి పిజి వరకు ఉచిత విద్య, సమాన విద్య



తదితర అంశాలపై చర్చించడానికి తలపెట్టిన సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భద్రు, ఉపాధ్యాయులు మౌనిక, సూర్యప్రకాష్, పవన్‌రాజ్, సూర్యతేజం, శంకర్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

గార్ల,ఏప్రిల్23,ప్రభాతవార్త:



తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు పంట పొలాలకు చేరినన్నాళ్లు కేసీఆర్ పేరు చిరస్మరణీయంగా నిలుస్తుందని, మచ్చలేని మహానాయకుడు కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన కుట్రలను, దుష్ప్రచారాన్ని ఎండగడుతూ హైకోర్టు అద్భుతమైన తీర్పు ఇచ్చిందని ఈ తీర్పు బిఆర్ఎస్ పార్టీకే కాదని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతంగానికి గొప్ప విజయమని అభివర్ణించారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ మూడు సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసునతన్న అసత్య ప్రచారం పూర్తిగా అవాస్తవమని హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో షఫియుద్దిన్, యాకుబ్‌పాషా, రాములు, అజార్, అనిల్, ప్రభాకర్, చంద్రశేఖర్, అంజి, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మరిపెడ,ఏప్రిల్23,ప్రభాతవార్త:

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని అబ్బాయిపాలెం, బాలినె ధర్మారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్‌పర్సనఖ్ వీసారపు ప్రగతిశ్రీపాల్‌రెడ్డితో కలసి కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు సరైన ధరలు అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, సర్పంచ్‌లు బోడ సోమన్న, బండ జ్యోతిమధు, తాజుద్దిన్, ఉపేందర్, రవికాంత్, రవి, నరేష్ పాల్గొన్నారు.



## అదనపు కట్నం కోసం భర్త వేదింపులు

చిన్నగూడూరు,ఏప్రిల్23,ప్రభాతవార్త:



అదనపు కట్నం కోసం బార్యపై భర్త వేదింపులకు గురిచేసిన ఘటన మండలంలో చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళితె చిన్నగూడూరు మండలం మంగోలిగూడెం గ్రామానికి చెందిన లూనావత్ సునిత భర్త కృష్ణ వీరికి 14సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు అబ్బాయిలు. గత కొన్నిరోజులుగా అదనపు కట్నం కోసం బార్యపై భర్త వేదింపులకు గురిచేస్తూ గురువారం ఆమెపై దాడి చేయడంతో అస్వస్థతకు గుర్రై మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులకు సమాచారం అందించగా చిన్నగూడూరు ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆసుపత్రికి చేరుకొని అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీంతో ప్రజల వద్దకే పోలీసులు అనే మాటను స్థానిక ఎస్సై నిజం చేసి చూపించాడని పలువురు కొనియాడారు.

## అటవీ శాఖ అధికారిని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

బయ్యారం,ఏప్రిల్23,ప్రభాతవార్త:

బయ్యారం మండలం రెడ్యాతండా గ్రామానికి చెందిన బానోత్ అక్షయ్ రవిరాథోడ్(43) అనే వ్యక్తి అటవీశాఖ అధికారిని ఫోన్ ద్వారా బెదిరించిన ఘటనలో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వారం రోజుల క్రితం బయ్యారం ఎఫ్ఆర్ఓ సువర్చల రెడ్డికి కాల్ చేసి ధర్మాపురం వద్ద టెంపుల్ నిర్మాణాన్ని ఆపవద్దని హెచ్చరించాడని వాట్సప్ గ్రూపుల్లో అధికారులపై అసభ్యకర పదజాలంతో బెదిరింపు సందేశాలు పోస్ట్ చేసినట్లు పిర్యాదు అందగా కేసు నమోదు చేసి హైద్రాబాద్‌లో ఉన్న నిందితున్ని గురువారం బయ్యారం పోలీసులు అదుపులోకి తీసుకొని మొబైల్‌ఫోన్‌ను స్వాదీనం చేసుకొని నిందితునికి రిమాండ్ తరలించినట్లు బయ్యారం ఎస్సై కే.తిరుపతి తెలిపారు. ఇదేవిధంగా బయ్యారం మంలంలో ప్రజాప్రతినిధులను కాంట్రాక్టర్లను, ఉద్యోగస్తులపై ఇతరులపై అనుచిత వ్యాఖ్యలు పోస్టులు పెట్టేవారిపై కూడా కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని బయ్యారం ఎస్సై తెలిపారు.

## పాఠశాల, తల్లిదండ్రుల మధ్య సమన్వయం అవసరం

చిన్నగూడూరు,ఏప్రిల్23,ప్రభాతవార్త:

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల, విద్యార్థుల తల్లిదండ్రులు సమన్వయం అత్యంత అవసరమని జయ్యారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. గురువారం పాఠశాల చివరి రోజు కావడంతో పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల్లో విద్యా పురోగతి, హాజరు, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై విస్తృతంగా చర్చించారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్23,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ భగీరథ మహర్షి మహాజ్ఞాని, దీక్షకు, సహనానికి ప్రతిరూపం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, వసతిగృహ సంక్షేమ అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి గొప్పది

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్23,ప్రభాతవార్త:




సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి గొప్పదని రేవా జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. గురువారం సమ్మెట వెంకటేశ్వర్లు పదవీవిరమణ కార్యక్రమంలో పాల్గొని రాజేశ్వర్‌రావుతో కలసి మాట్లాడుతూ వెంకటేశ్వర్లు వృత్తిని దైవంగా భావించే వారని, క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయుడని, పేద, బడుగుబలహీన వర్గాల పిల్లలకు సేవ చేశాడని కొనియాడారు. అనేకమంది విద్యార్థులను మహోన్నతులగా తీర్చిదిద్దారని, ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ సహజమని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా పదవీవిరమణ పొందిన ఉద్యోగుల, ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించడంలేదని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన సమ్మెట వెంకటేశ్వర్లు దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, సురేష్, ఎల్లయ్య, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీబీ ముక్తభారత్ లక్ష్యంతో మొబైల్ ఎక్స్‌రే సేవలు ప్రారంభం

మరిపెడ,ఏప్రిల్23,ప్రభాతవార్త:

రోజురోజుకు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న క్షయవ్యాది నియంత్రణ కోసం మరిపెడ మండలంలో కీలకచర్యలు ప్రారంభమైయ్యాయి. టీబీ ముక్తభారత్ లక్ష్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ ఎక్స్‌రే వాహనం ద్వారా ఉచిత నిర్ధారణ శిభిరాలను గురువారం ప్రారంభించారు. ఈ శిభిరాలను డాక్టర్ రవి పర్యవేక్షిస్తూ గ్రామల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లడం ద్వారా ప్రారంభదశలోనే వ్యాదిని గుర్తించడం ప్రధాన లక్ష్యం అన్నారు. నిర్లక్ష్యంగా చేస్తే ప్రాణాలకు ముప్పుగా మారే ఈ వ్యాదిని సమయానికి గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని ఎల్లంపేట, తాళ్లఊకల్, వీరారం గ్రామంలో నాలుగు రోజుల పాటు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉచిత చికిత్సతో పాటు పౌష్టికాహారం కోసం ఆర్థిక సహాయం అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫిసర్ మంగమ్మ, టీబీ సూపర్‌వైజర్ ఆచార్యులు, ఎక్స్‌రే టెక్నీషియన్ విజయకుమార్, ఏఎన్ఎం అశ్విని, ఆశా కార్యకర్తలు లలిత, జ్యోతి, మంగమ్మ, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభంలో గంధరగోళం

### పోలీసుల రంగప్రవేశంతో సద్దుమనిగిన గొడ

నెల్లికుదురు, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :

నెల్లికుదురు మండలంలోని మదనతుర్తి గ్రామంలో గురువారం శ్రీరామగిరి సొసిటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది దీంతో ప్రారంభ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు సొసైటీ సీఈఓ కత్తుల



వెంకన్న తెలిపాడు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వల్లకొండ రాధ యాకయ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తనకు , ఉపసర్పంచ్ నాగముని కి సొసైటీ అధికారులు అయిలు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. రైతులు మాట్లాడుతూ అనుభవం ఉన్నటువంటి పాత నిర్వాహకులకే అవకాశం ఇస్తే కొనుగోళ్లు సజావుగా సాగుతాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీఈఓ కత్తుల వెంకన్నను వివరణ కోరగా గ్రామంలో నెలకొన్న ఘర్షణ వాతావరణం వల్ల కాంటాల నిర్వహణ ఈరోజు వాయిదా వేస్తున్నామని ఉన్నత అధికారుల సూచన మేరకు మరోరోజు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతుందని సమాచారం మేరకు స్థానిక పోలీసుల రంగ ప్రవేశంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది.

## ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

### ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

నెల్లికుదురు ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :

అర్హత కలిగిన ప్రతి పేదవారికి భవిష్యత్తులో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు గురువారం



మండల కేంద్రంతో పాటు నరసింహులగూడెం గ్రామాల్లో మొదటి విడత ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తి అయిన లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేదవారి కళ్ళల్లో ఆనందం చూడడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలుపరిచి ప్రతి పేదవారికి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు అర్హత కలిగిన ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు చేరుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇనుగుర్తిలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి

### సగర సంఘం ఆధ్వర్యంలో మహర్షికి ఘన నివాళులు

ఇనుగుర్తి, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త):

ఇనుగుర్తి మండల కేంద్రంలో గురువారం సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా భగీరథ మహర్షి చిత్రపటానికి పులమాలలు వేసి, ధూప దీప నైవేద్యాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆకాశ గంగను నేలకు దించిన అపర భగీరథుడి పట్టుదల, త్యాగాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని స్మరించుకున్నారు. సగర జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ, మహర్షి చూపిన ధర్మ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. సమాజంలో సగరులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మరింత ముందుకు సాగాలని, అందుకు సగర సంఘం ఐక్యతతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సగర సంఘం కమిటీ సభ్యులు మరియు ముఖ్య నాయకులు నాగెల్లి మురళి, దుంపల రాజయ్య, దుంపల యాదగిరి, పేశెట్టి ఉప్పలయ్య, దుంపల సాంబయ్య, దుంపల సందీప్, దుంపల రాజేందర్, పేశెట్టి రాజశేఖర్, యంజాల కుమారస్వామి, దీకొండ వెంకన్న, కొట్టం మహేందర్, వేముల శ్రీనివాస్, వద్దిరాజు మధు, పింగిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ప్రిన్సిపల్ జయశ్రీ

ఇనుగుర్తి, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త):

ఇనుగుర్తిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.



జయశ్రీ మాట్లాడుతూ.. విద్యార్థుల అకడమిక్ ప్రగతి, టీజీ సెట్ ప్రాముఖ్యత, పౌష్టికాహార మెనూ తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం వెల్ఫేర్ వీక్ పోటీల్లో వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాసం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ.. గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ గురించి వివరించారు. విద్యార్థులు రోడ్డు భద్రత (అరైవ్ అలైవ్) పాటిస్తూ, చెడు వ్యసనాలకు, సెల్ ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని చదువులో ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలని, తల్లిదండ్రులకు సాయంగా ఉంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాగ్దేవి లో ఉద్వేగభరితంగా ఆత్మీయ సమ్మేళనం

### బట్టీ చదువులకు స్వస్తి..

### సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

### పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య

ఇనుగుర్తి, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త):

ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్‌లో నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం ఉద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి నూతన భవనంలో తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులను బట్టీ చదువులకు పరిమితం చేయకుండా, కార్పొరేట్‌కు దీటుగా గ్రామీణ స్థాయిలో నైతిక విలువలతో కూడిన సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఒత్తిడి లేని విద్యాబోధనతో తమ పిల్లలు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడుతున్నారని హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు.. యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు తెలిసి తెలియక చేసిన తప్పులను క్షమించాలని కోరుతూ తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకోవడం అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు కవిత, మానస, మాధవి, రఘు, ఉమా, సలీం, సబియా, ఉపాధ్యాయులు శిరీష, అప్సర, నవ్య, సాహిని, రజిని, సులోచన తదితరులు పాల్గొన్నారు.








## కదిలించిన మాతృ, పితృ పాదపూజ..

### కంటతడి పెట్టిన తల్లిదండ్రులు

### ఇనుగుర్తి విజ్ఞాన్ హై స్కూల్ లో వినూత్న కార్యక్రమం

### ఉద్వేగానికి లోనైన విద్యార్థుల తల్లిదండ్రులు

ఇనుగుర్తి, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త):

ప్రస్తుత సమాజంలో మాయమవుతున్న నైతిక విలువలను విద్యార్థుల్లో పెంపొందించే దిశగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ యాజమాన్యం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు కనుల పండువగా





పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి, కరెస్పాండెంట్ గంజి వీరేందర్ రెడ్డి లు మాట్లాడుతూ.. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తల్లిదండ్రుల కష్టాలను విద్యార్థులు అర్థం చేసుకోవాలన్న సదుద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మాతృ దేవోభవ.. పితృ దేవోభవ అనే సూక్తిని ఆచరణలో చూపుతూ, పెద్దలను గౌరవించే సద్గుణాలను చిన్నప్పటి నుంచే పిల్లలకు అలవాటు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తమ పిల్లలు భక్తిశ్రద్ధలతో పాదాలు కడిగి, పూలు చల్లి నమస్కరించడంతో పలువురు తల్లిదండ్రులు ఉద్వేగాన్ని ఆపుకోలేక ఆనందభాష్పాలు రాల్చారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఇంట్లో ఎప్పుడూ అల్లరి చేస్తూ తిరిగే మా పిల్లలు.. నేడు ఎంతో క్రమశిక్షణతో కూర్చుని మా పాదాలకు పూజ చేయడం జీవితంలో మరువలేని, అత్యంత మధురమైన జ్ఞాపకం అని సంతోషం వ్యక్తం చేశారు. పిల్లల్లో ఇలాంటి సంస్కారాన్ని నింపుతున్న పాఠశాల యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రత్యేక నృత్య ప్రదర్శనలు, సందేశాత్మక నాటకాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వెనగంట్ల చంద్రమోహన్, భాస్కరాచారి, తోట అనిత, బోళ్ల సుజాత, పింగిలి రమాదేవి, కారంపూరి అనూష, ఉడుత శ్వేత, కదిర రమ్య తదితరులతో పాటు, విశేష సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎలుకుర్తి (హ)లోమొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి.

గీసుగొండఏప్రిల్23 (ప్రభాతవార్త)

గీసుగొండ మండలం ఎల్కుర్తి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మొక్కజొన్న కనీస మద్దతు ధరగా రూ: 2400 చెల్లిస్తు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిరంతరం కొనసాగించాలని అన్నారు.సన్న వడ్లకు రూ: 500 బోనస్, రైతు భరోసా, రైతు బీమా, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికపరంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడినిచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు.



# నిరీక్షణ...ఆందోళన

## మక్క రైతుల గోస

*గూడూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

మక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడే అవస్థలు అంతాఇంతా కాదు. రోజుల తరబడి నిరీక్షణ...గన్నీ బ్యాగుల కోసం పోరాటం...నత్త నడకన కాంటాల ప్రక్రియ...మరో వైపు వణికిస్తున్న మబ్బుల గుబులు...వెరసి మొక్కజొన్న రైతు కంట కన్నీరే తక్కువ. ఎవరినీ ఏమనలేని నిస్సహాయ స్థితిలో ఒకింత ఆగ్రహానికి గురవుతున్న రైతన్నలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. అదే కోపంతో పిఎసిఎస్ సిబ్బందిపై విరుచుకుపడుతున్నారు. ఫలితంగా సిబ్బంది శారీరక ఇబ్బందులకు గురవుతున్నారు. అస్వస్థత కొని తెచ్చుకుంటున్నారు. గూడూరులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి గత ఇరవై రోజులుగా పెద్ద సంఖ్యలో మక్క రైతులు తమ సరుకుతో తరలి వచ్చి తేమశాతం కోసం ఆరబెడుతున్నారు. దీంతో కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న చోట స్థలం సరిపోక గతంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించిన ఖాళీ స్థలంలో కూడా మక్కలు ఆరబోసి కాంటాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు పిఎసిఎస్ నుండి 65 వేల ఖాళీ సంచులు రైతులకు పంపిణి చేసినట్లు చెపుతుండగా 40 వేల బస్తాలు కాంటాలయ్యి గోదాములకు తరలించినట్లు చెపుతున్నారు. మరో పది వేల బస్తాలు నింపుకొని కాంటాల కొరకు రైతులు ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. మరోవైపు హమాలీ కార్మికుల్లో ఒకరి సమీప బంధువు రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో బుధ, గురువారాల్లో కాంటాలు నిలిచిపోయాయి. ఒక పక్క ఆరబోసిన మొక్కజొన్నలతో రోజుల తరబడి రైతుల నిరీక్షణ కొనసాగుతుండగానే ఖాళీ బ్యాగులను సరిపడా అందించలేని పరిస్థితిలో ఈనెల 22న రైతులు ఏకంగా రోడ్డెక్కి రాస్తారోకో చేపట్టారు. దీంతో పోలీసు అధికారులు మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడిన నేపథ్యంలో అదేరోజు రాత్రి 10 వేల ఖాళీ బస్తాలు పిఎసిఎస్‌కు రాగా గురువారం వాటి పంపిణి ప్రక్రియలో కూడా గందరగోళం నెలకొంది. తోపులాటలు, గొడవల మధ్య పంపిణి కొనసాగింది. బస్తాల కోసం రైతులు ఒక్కసారిగా విరుచుకుపడడంతో పంపిణి చేస్తున్న సిబ్బంది ఇబ్బంది పడ్డారు. గూడూరు కొనుగోలు కేంద్రానికి చేరుకున్న మక్కలకు సరిపడా బ్యాగులు సరిపోవాలంటే ఇంకా 30 వేల దాకా బ్యాగులు అవసరమని చెపుతున్నారు. బ్యాగులు లేక, కాంటాలు కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజుల క్రితం మండలంలోని కొల్లాపురం గ్రామంలో కూడా మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసారు. అక్కడ కూడా దాదాపు ఇదే పరిస్థితి ఉన్నట్లు రైతులు చెపుతున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే అప్పుడప్పుడు ఉన్న ఫళంగా మారుతున్న వాతావారణం రైతులను గాబరా పెట్టిస్తున్నది. సాయంత్రం వేళ కాగానే ఆకాశంలో మబ్బులు ఏర్పడి వర్షం వచ్చే పరిస్థితులు చోటు చేసుకుంటుండడంతో మొక్కజొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి పగలు మొక్కజొన్న కుప్పల వద్దనే ఉంటున్న రైతులు తమ భాధ ఎవరికి చెప్పుకోలోనే దైన్య స్థితిలో కుమిలిపోతున్నారు. ఇప్పటికైనా అవసరమున్న మేర ఖాళీ సంచులు సరఫరా చేయాలని, వెంటవెంటనే కాంటాలు వేసి, బస్తాలు లారీల్లో తరలించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.






## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

*గూడూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో అక్కడి గ్రామపంచాయతీ



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ బానోతు మహేష్ గురువారం ప్రారంభించారు. గ్రామ సెంటర్లోని బస్టాండ్ ఆవరణలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువజన జెఎసి కమిటీ ఎన్నిక

*గూడూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ సాధన యువజన జెఎసి కమిటీ ఎన్నికను గురువారం నిర్వహించినట్లు జెఎసి ప్రకటించింది. జెఎసి సలహాదారులు కుమారస్వామి, దేవేంద్రాచారి, శివల సమక్షంలో గురువారం జెఎసి ప్రతినిధులు సమావేశమై నిర్వహించిన ఎన్నికలో యువజన జెఎసి



అధ్యక్షుడిగా బానోతు రామన్న, ప్రధాన కార్యదర్శిగా ఎండి రహీంపాషా, అధికార ప్రతినిధిగా భూక్య సురేష్, కార్యదర్శులుగా పొడిశెట్టి సురేష్, చీదురు హరీష్, బానోతు విజయ్, ఈశ్వర్, ప్రసాద్, అరవింద్, సుమన్, శ్రీధర్, ఉపాధ్యక్షులుగా యాకయ్య, నవీన్, వెంకన్నలతో పాటు మరో ఎనిమిది మందిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గూడూరు నియోజకవర్గ సాధనే లక్ష్యంగా తమ జెఎసి పని చేస్తుందని అధ్యక్షుడు రామన్న తెలిపారు.

## కాలువ స్థలాన్ని పరిశీలించిన అధికారులు

*గూడూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

చెరువు నీటి పారకానికి సంబంధించిన కాలువను రియల్ఎస్టేట్ వ్యాపారులు పూడ్చి వేసి కబ్జాచేసే ప్రయత్నం చేస్తున్నారంటూ స్థానిక బిఆర్ఎస్ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు ఐబి, రెవెన్యూ అధికారులు గురువారం సదరు ప్రాంతాన్ని పరిశీలించారు. కాగా తమ పరిశీలన పూర్తి చేసిన క్రమంలో కాలువకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సర్వే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తమకు హామీ ఇచ్చినట్లు ఫిర్యాదుదారులైన బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## ఎల్కతుర్తి ఎస్సైగా నర్సింహారావు బాధ్యతలు స్వీకరణ

*భీమదేవరపల్లి/ఎల్కతుర్తి:ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)*

హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి ఎస్సైగా నరసింహారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ధర్మసాగర్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న ఈ నరసింహారావును బుధవారం సిపి సన్ ప్రీత్ సింగ్ ఎల్కతుర్తికి బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారి చేశారు. ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని అత్యవసర సమయంలో డయల్ 100 కి కానీ పోలీస్ స్టేషన్ నంబర్లకు గాని సంప్రదించాలని సూచించారు.




## గవర్నర్ కు సంక్షిప్త నివేదిక అందజేసిన కేయు వీసీ

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని లోక్ భవన్ దర్బార్ హాల్‌లో రాష్ట్ర విశ్వవిద్యాలయాల



ఉపకులపతుల సమావేశం నిర్వహించబడింది. కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కేయు చాన్సలర్ శివప్రతాప్ శుక్లాని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో కలిసి గవర్నర్ కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కేయు విసి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన విద్యా, పరిపాలన, ఆర్థిక అంశాలపై సంక్షిప్త నివేదికను గవర్నర్‌కి సమర్పించారు.

## టీజీ ఎడ్‌సెట్ - 2026 నిర్వహణపై సమీక్ష

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టరెడ్డి బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో టీజీ ఎడ్‌సెట్ -2026 నిర్వహణ స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజీ ఎడ్‌సెట్ -2026 చైర్మన్ కేయు ఉపకులపతి ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ ఎడ్‌సెట్ -2026 కన్వీనర్ ప్రొఫెసర్ బి.వెంకటరామ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు టీజీ ఎడ్‌సెట్ కోసం ఆన్‌లైన్ ద్వారా మొత్తం 34,142 దరఖాస్తులు అందాయని తెలిపారు. రూ.250, రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తుల సమర్పణకు ఇంకా గడువు ఉన్నందున, మరికొన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టరెడ్డిని ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు. టీజీ ఎడ్‌సెట్ నిర్వహణలో కన్వీనర్, బృందం చేస్తున్న కృషిని ఆచార్య బాలకిష్ణరెడ్డి అభినందించారు.



## కేంద్ర గ్రంథాలయంలో ప్రపంచ పుస్తక కాపీరైట్ దినోత్సవ వేడుకలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :*

ప్రపంచ పుస్తక, కాపీరైట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయం పఠన సంస్కృతి, మేధో చైతన్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉపన్యాసం పుస్తక ప్రదర్శనతో కూడిన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించింది. పుస్తక ప్రదర్శనను కేయు న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు డా.ఎన్.సుదర్శన్ కేంద్ర గ్రంథాలయం ప్రాంగణంలో ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన విస్తృతమైన పుస్తకాలు ప్రదర్శించబడగా, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన కాపీరైట్ చట్టాల ప్రాముఖ్యతపై వివరించారు. ఇంటర్నేషనల్ నేచరోపతి లైబ్రరీ అండ్ రీసెర్చ్ సెంటర్ స్థాపకుడు, మనోవిజ్ఞాన శాస్త్ర ప్రొఫెసర్ ప్రొ.జి.రామేశ్వరం ప్రత్యేక ఉపన్యాసం అందించారు. కేంద్ర గ్రంథాలయ బాధ్యతలు నిర్వహిస్తున్న డా.బి.రాధికారాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పుస్తక దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. వందన సమర్పణ టి.జావేర్ చేశారు. ఈ కార్యక్రమంలోరాజు, బ్రహ్మాచారి, శ్రీనివాస్, రవీందర్, చంద్రమోహన్, నవీన్ తదితర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దు

### సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తోడుగా ఉంటాంబిజెపి నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్

ఏప్రిల్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుద్దని బిజెపి నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు. గురువారం హనుమకొండ బస్టాండ్ లో ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. కెసిఆర్ బాటలో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడని కెసిఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను నట్టేట ముంచిందని, మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె ఉధృమై జరిగే నష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. గురువారం నర్సంపేట డిపోలో కోలా శంకర్ గౌడ్ అనే డ్రైవర్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం చాలా బాధాకరమని, తొందరపడి ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడదని అన్నారు. కుల శంకర్ గౌడ్ తొందరగా కోలుకోవాలని అంటూ, కోలా శంకర్ ది ముమ్మాటికి ప్రభుత్వ ఆత్మహత్య అని, తక్షణమే ప్రభుత్వ స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



వారి ప్రధాన సమస్యలైన 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 2) యూనియన్లను అనుమతించడం, 3) 2021, 2025 పీఆర్సీ లను వెంటనే ప్రకటించాలని, 4) ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులను రద్దుచేసి తక్షణమే ప్రభుత్వ విద్యుత్ బస్సులను ఏర్పాటు చేయాలని, 5) 2017 పి ఆర్ సి కి సంబంధించిన ఏరియర్స్ ను డిఫరెన్స్ గ్రాడ్యుటిని వెంటనే రిటైర్ అయిన కార్మికులకు అందించాలని, 6) రిటైర్ అయిన కార్మికుల స్థానంలో వెంటనే రిక్రూట్మెంట్ చేయాలని, ) పని భారం తగ్గించాలని తదితర డిమాండ్లతో సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికుల యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించి సమ్మెను నివారించాలని, లేనిపక్షంలో సమ్మె మరింత ఉధృతమై ప్రజలకు, ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం కలగడమే కాకుండా సమ్మె ఉధృతమైతే మరింత నష్టం జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అనారోగ్య బాధితురాలికి రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత

ధర్మసాగర్, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):



సాయిపేట గ్రామానికి చెందిన సోంపల్లి రాధా అనారోగ్యంతో నిమ్స్ లో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేశారు. ఈ విషయాన్ని సర్పంచ్ ఆడాలి లక్ష్మి ్మ నాగరాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సహాయం అందించినట్లు తెలిపారు. ఎల్ఓసి మంజూరుకు సహకరించిన మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సర్పంచ్ లక్ష్మి ్మ నాగరాజు వార్డ్ మెంబర్లు ప్రకాష్ యుగంధర్ రమ జ్యోతి వీవో సభ్యులు నాయకులు వక్కల సుమన్ వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

భీమదేవరపల్లి: ఏప్రిల్ 23 (ప్రభాత వార్త)



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రానికి ఎన్ని గ్రామాల నుండి ధాన్యం వస్తోంది, టోకెన్ వ్యవస్థ అమలు ఎలా జరుగుతోంది, ధాన్యం నాణ్యతను ఎలా పరీక్షి స్తున్నారు వంటి అంశాలను కలెక్టర్ అధికారులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న కాటన్ జిన్నింగ్ మిల్, ములుకనూరు రైస్ మిల్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత కార్యకలాపాలను సహకార సంఘం చైర్మన్ అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని సందర్శించి, అక్కడి కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన పొందారు. సహకార సంఘం అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ములుకనూరు సహకార సంఘం అధ్యక్షులు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, డీసీఎస్‌వో వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, ఏడీఏ ఆదిరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఏవో పద్మ, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు

## గూడూరు చెరువులో ఉపాధి హామీ పూడిక తీత పనులు ప్రారంభం

కమలాపూర్; ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను సర్పంచ్ వనజ కళాధర్ లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలోని చెరువులో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టడంతో గ్రామస్తులు, ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పూడికతో నిండిపోయిన చెరువుకు మళ్లీ జీవం పోసేందుకు ఈ పనులు దోహదపడతాయని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామాలకు వరం లాంటిదని అన్నారు. చెరువులో పూడిక తీయడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, దీంతో చుట్టుపక్కల పొలాలకు సాగునీటి సమస్య తీరుతుందని తెలిపారు. వర్షాకాలంలో వృథాగా పోయే వాననీటిని ఒడిసిపట్టి రైతులకు మేలు చేయడమే లక్ష ్యమని చెప్పారు. చెరువు బాగుపడితే ఊరంతా బాగుపడుతుందని, పశువులకు తాగునీరు, పంటలకు సాగునీరు అందుతుందని గుర్తు చేశారు. పూడిక మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకుని భూసారాన్ని పెంచుకోవచ్చని సూచించారు. ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. పని దినాలు పెంచుకుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని, వలసలు ఆపి సొంత ఊర్లోనే పని కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ సమయానికి హాజరై సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పనుల ద్వారా గ్రామ అభివృద్ధితో పాటు వందలాది మంది కూలీలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మక్క, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పనులను పారదర్శకంగా నిర్వహించాలని, కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సర్పంచ్ సూచించారు. గ్రామంలో మరిన్ని ఉపాధి హామీ పనులు చేపట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు

## ప్రతిపక్ష పార్టీలు తనపై ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు అర్థరహితం

ఏప్రిల్23(ప్రభాతవార్త)కాజీపేట్ మండల్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేటలో హజ్ చైర్మన్ కూసుర్ పాషా నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని, ముఖ్యంగా కాజీపేట ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట ప్రజలు పలు ప్రాథమిక సమస్యలతో ఇబ్బందులు, ఎదుర్కొన్నారని, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను దశలవారీగా పరిష్కరించామని తెలిపారు. ముఖ్యంగా దర్గా రైల్వే ట్రాక్ పక్కన ఉన్న దారిని ప్రజలకుఅందుబాటులోకి తీసుకురావడం ఒక ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. కాజీపేట, సోమిడి, దర్గా ప్రాంతాలు ఇప్పటికీ గ్రామీణ వాతావరణంలోనే ఉన్నాయని, అందుకే ఆ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయించి పనులుచేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని వివరించారు. తనపై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. గత పది సంవత్సరాలలో ఎన్ని నిధులు తెచ్చారో, తాను ఎమ్మెల్యేగా అయ్యాక ఎంత అభివృద్ధి నిధులు తీసుకొచ్చానో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రాంతం పేరు, మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆరోపించారు. బి.ఆర్.ఎస్, బి.జె.పి పార్టీలపై విమర్శలు గుప్పిస్తూ, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేక విమర్శలకే, పరిమితమయ్యాయని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో అవినీతి జరిగిందని, కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. కాజీపేటలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో గప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. శ్మశానవాటికకు రహదారి నిర్మాణం కోసం స్థానిక పెద్దలు, కూసుర్ పాషాతో కలిసి కేవలం 10 రోజుల్లో పనులు ప్రారంభించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గత పదేళ్లలో వచ్చిన నిధుల కంటే తమ ప్రభుత్వం రెట్టింపు నిధులు, తీసుకువచ్చిందని స్పష్టం చేశారు. కాజీపేట దర్గా రోడ్డును హైవే ప్రమాణాలతో అభివృద్ధి చేశామని పేర్కొన్న ఎమ్మెల్యే, బస్టాండ్, డివిజన్ పేర్లతో గతంలో జరిగిన అవినీతిని ప్రజలుగుర్తించాలన్నారు. వరంగల్ జిల్లాలో ఆర్టీసీ వ్యవస్థను ప్రైవేటీకరణ చేసినవారే ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు బి.ఆర్.ఎస్, బి.జె.పి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించిన ఎమ్మెల్యే, గతంలో జరిగిన అవినీతిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సొమ్మును దోచుకున్న ప్రతి పైసాను తిరిగి రాబట్టే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు కాజీపేట దర్గా ప్రాంతాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలు చేయడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు



## రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

భీమదేవరపల్లి: ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)



రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ప్రారంభించిన కొనుగ ోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రైతులకు సూచించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ, భీమదేవరపల్లి ,వంగర, మాణిక్య పూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం సంతాజి మాట్లాడుతూ రైతులు కొనుగోలు ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోలు పక్రియల పారదర్శకంగా, వేగంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి రైతులకు ఇబ్బందులు కలగాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్రవంతి, వ్యవసాయ అధికారులు, ఏపిఎం వేణు, సీసీలు, సిఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ప్రతి మహిళను కోటీశ్వరురాలు చేయమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని చాపల బండ గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యాదవ సంఘ భవనం మహిళా సంఘం భవనం, అంగన్వాడీ కేంద్రానికి భూమిపూజ, శిలాపలకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా సభ్యురాలు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలను పొంది అధికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలకు ప్రభుత్వం ఇచ్చే పావుల వడ్డీ రుణాలతో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పతకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఇందిరమ్మ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేవిధంగా చేస్తామన్నారు.



ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అల్లాటి ప్రభు, ఎంఆర్వో ముస్కు సమ్మక్క, ఎంపిడివో లెక్కల అరుందతి, డీపీఎం అనిల్‌కుమార్, సమాఖ్య అధ్యక్షురాలు సబిత, పిఆర్ఏఈ రజినీకాంత్, ఏపీఎం రమేష్‌కుమార్, సీసీలు శోభారాణి, సుజాత, కవిత, సర్పంచ్‌లు, బండారి రమేష్, పెండ్లి వెంకటేశ్వర్లు, వేములపల్లి ఇంద్రదేవ్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపీవో శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ రామారావు, దంజ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నాయకులు ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రొట్టె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పార్టీ పార్టీ మొక్కజొన్న రైతులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటకొనుగోలు మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ లేదన్నారు.మక్కాజొన్నా రైతులను రోడ్లపైన వదిలేశారన్నారు.రైతు నిలదీస్తారని చెప్పి కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు, మండలానికి ఒక సెంటర్ మాత్రమే ప్రారంభిస్తున్నట్టు ఫోటోలకు ఫోజులిస్తూ నిప్పుల మీద నీళ్లు చల్లినట్టు ప్రయత్నం చేశారన్నారు. ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు క్వింటాలకు 2400 రూపాయలు మద్దతు దరా చెల్లిస్తామని చెప్పగానే ప్రైవేటు ట్రేడర్స్ వారు కూడా ధర పెంచుతారూ అనుకున్నది,ఇప్పుడు రైతులను ప్రభుత్వం పట్టించుకోకుండా చిల్లర ప్రయత్నాలు చేస్తుందన్నారు. కొనుగోలు విషయంలో ఎన్ని టన్నులు కొనుగోలు చేశారో దిగుబడి ఎన్ని లక్షల టన్నులు వస్తుందో, ప్రభుత్వానికి ఇప్పటికీ అంచనా లేదన్నారు. కొనుగోలు చేసినటువంటి పంటను ఎక్కడ గోదాములలో ఉంచుతారు కూడా తెలియడం లేదన్నారు. మొక్కజొన్న కొనుగోలు మీద రాష్ట్ర ప్రభుత్వము ,రేవంత్ రెడ్డి జీవో ఈ నిమిషానికి విడుదల చేయలేదు ఈ జిల్లా మంత్రులైన సీతక్క కొండ సురేఖ, జీవో విడుదల చేయకుండా ఆలస్యం చేస్తున్నారు కొనుగోలు విషయంలో మీ ఉద్దేశం ఏమిటి అంటే రైతులను ముంచడమేరైతుల తిరగబడితే మీరు ప్రజలలో తిరగలేరన్నారు. కొనుగోలు కేంద్రాలు మీరు ప్రారంభించి నెలరోజులు అవుతుంది. గిరిజన మహిళ రైతులు, దళిత రైతులు బలహీనవర్గాలు, నెలరోజుల నుండి 45డిగ్రీల ఎండలో మాడిపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచి ధాన్యాన్ని త్వరగా విక్రయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను తక్షణమే కాంటాలు వేయించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు వస్తే నెల రోజులు అయినా కాంటాలు చేయక పోవడం సరికాదన్నారు. ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం సరికాదన్నారు. మండలంలోని 34 గ్రామాల్లో మరో 4 మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులకు గోనె సంచులు ఇవ్వాలన్నారు. ఎకరానికి 26 క్వింటాళ్లు కొనడం సరికాదన్నారు. ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. మండలంలోని అన్ని సొసైటి సెంటర్లలో ప్రారంభించాలన్నారు. తక్షణమే కాంటాలు పెట్టి రైతులను పంపించాలన్నారు. వెంటనే ట్రాన్స్‌పోర్టు ఏర్పాటు చేసి రైతుల సరుకులను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు ఊరటి రవి, పిండి కుమారస్వామి, ఊరటి మైపాల్‌రెడ్డి, సింగతి రాజన్న, పొన్నం మొగిళి, శంకేషి కమలాకర్, మోడెం విద్యాసాగర్, పెండ్యాల రాజు, కంది శంకర్, తోటకూరి రాజు, మోహన్‌రావు, గుండెకారి రవికుమార్, మేరుగు రాంబాబు, దండు రాజు, వెంకటేశ్వర్లు, నరహరి భాస్కర్‌రెడ్డి, కామిశెట్టి ప్రశాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో...**

రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా చేపట్టిన బిఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో ఖానాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచి వెంటనే ధాన్యాన్ని పూర్తి స్థాయిలో విక్రయించడంతో పాటు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఆలస్యం చేస్తే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవాలను నిర్వహించాలి

నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ని రాష్ట్ర పండుగగాజి.ఓ.ఎం.ఎస్.నెం 67 ద్వారా ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్ష శుదశమి రోజున నిర్వహించాలని ఆమోదం తెలిపినందుకు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి దేసూ లక్ష్మణ్‌లు , నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాటిపల్లి శివకుమార్ మండల కార్యదర్శి భూపతి వీరన్నలు రాష్ట్ర ప్రభుత్వా నిర్ణయాన్ని స్వాగతిస్తూ రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవాలను నిర్వహించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా సంఘ ఉపాధ్యక్షులు గోరింటాకు వెంకటనా రాయణ, దొడ్డ విజయ్, మారం రాము, తాళ్లూరి నరసింహస్వామి, దొడ్డ నగేష్, గన్ను కృష్ణ, గన్ను సత్యం , గన్ను రాము, నంగునూరు శివయ్య, నంగునూరు భాస్కరరావు, నంగునూరు కృష్ణమూర్తి, గందె దామోదర్, కొత్తపల్లి ప్రమోద్, బ్రాహ్మణపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రఘుపతిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



ఖానాపురం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఖానాపురం ఎస్ఐగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఎస్ఐ రఘుపతిని మండల బిఆర్ఎస్ నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ రఘుపతి ఎలాంటి పక్షపాత దోరణి లేకుండా ఏకపక్షం చేయకుండా పిటీషన్ దాఖలు పట్ల మర్యాదగా ప్రవర్తిస్తు విధులు నిర్వహించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, బత్తిని శ్రీను, ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, వల్లెపు శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్

నర్సంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



పట్టణంలోని 17వ వార్డు పరిధిలోని సిటిజన్ క్లబ్ పక్కనగల రోడ్డు పనులను బుధవారం కౌన్సిలర్ అయూబ్‌ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పనులను ప్రారంభించినట్లు, వార్డు అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో వార్డులో పేరుకుపోయిన రోడ్లు, డ్రైనేజీ, నీటిసరఫరా తదితర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మీర్జామసూద్ అలీబేగ్, షేక్ జాఫర్, గంప కమల్, గుడికందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహ్మదాపురం గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



దుగ్గొండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం స్థానిక సర్పంచ్ గోగుల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. యువ పరివర్తన కిరవాడి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ ఏర్పాటు చేయడం చాలా మంచిదన్నారు. ప్రతి మహిళా కుట్టు శిక్షణ తప్పకుండా నేర్చుకోవాలన్నారు. ఈ శిక్షణ జీవనోపాధికి చాలా ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి మహిళా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సతీష్, మొబిలైజర్ పాలడుగు శివ, విలేజ్ కీ పర్సన్ పాలడుగుల జీవన్, వీవోఏ క్యాతం లావణ్య, వీవో కోశాధికారి వడ్లూరి పద్మ, పాలడుగుల తేజ, వడ్లూరి గాయత్రి, రజిత, నేదూరి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బోయిని రంజిత్ తండ్రి బోయిని రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నాయకులు సౌడారపు సారంగపాణి, ఒలిగె నర్సింగరావు, సుకినె శ్రీనివాస్, తడుక కొమురెల్లి, ముత్యాల కుమారస్వామి, చందుగౌడ్, ద్యాగం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదు

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మొక్కజొన్న రైతులను నానా అవస్థలకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆగ్రహానికి గురికాక తప్పదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్థానిక ఎమ్మెల్యే మాధవ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఎందుకు విఫలమైందని ధ్వజమెత్తడు. మండలానికి ఒక్క కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే నష్టం రైతులకు తప్ప మాధవ రెడ్డికి నష్టం లేదన్నారు. బి ఆర్ ఎస్ అధికారం లో ఉన్నప్పుడు నెక్కొండ మండలానికి 9 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు నష్టం రాకుండా చూసామన్నారు. బోనస్ విషయం లో కూడ ప్రభుత్వం విఫలమైందని,





కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పేరుతో కేవలం ప్రదర్శనాత్మక చర్యలకు మాత్రమే పరిమితమైందని ఆరోపించారు. మండలానికి ఒక్క సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర ప్రకటించినా, దాని అమలు సరిగా లేక రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ప్రైవేట్ ట్రేడర్లపై ప్రభావం చూపుతుందని భావించినప్పటికీ, ప్రస్తుతం పరిస్థితి భిన్నంగా మారిందన్నారు. మొక్కజొన్న దిగుబడి, కొనుగోలు లక్ష్యాలు, నిల్వ సదుపాయాలపై ప్రభుత్వానికి స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం రైతుల్లో అనిశ్చితిని పెంచుతోందని విమర్శించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా ముందుకు తీసుకెళ్తూ, ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోందనిఅయన తెలిపారు. ఈ నిరసనతో రాబోయే రోజుల్లో మొక్కజొన్న కొనుగోలు అంశంలో ఏమైనా సమస్యలు ఏర్పడితే ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్, బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాని, కటుకూరి నరేందర్ రెడ్డి, బొల్లెబోయిన విరస్వామి, దేవానబోయిన విరభద్రం, కోర్లపాటి ప్రభాకర్, మాలోత్ పూర్ణ, కారింగుల సురేష్, రాగూరి కిషన్, రైతులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ర్యాంకులు సాధించిన గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ఫేర్ వారంలో భాగంగా గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో మూడో తరగతి నుండి 9వ తరగతి వరకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి తరగతిలోని మొదటి, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థినులతోపాటు వారి తల్లిదండ్రులకు బహుమతులు అందజేసి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జనగామ, హనుమకొండ, తరిగొప్పుల స్పెషల్ ఆఫీసర్,



ఎంఈఓ జానకి ప్రత్యేకంగా హాజరై విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం జీవన నైపుణ్యాలు మైండ్స్‌పార్క్ లాంటి అనేక కార్యక్రమాలను విద్యార్థులకు అందిస్తూ ప్రైవేటు పాఠశాలలతో సమానంగా పోటీపడుతూ విద్యార్థులను అత్యుత్తమంగా తయారు చేస్తున్నామని వారు తెలియజేశారు. తల్లిదండ్రులు కొత్త విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వం వారికి 25వస్తువులతో కూడిన కిట్లను అందజేస్తుందని ఈసందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సురేందర్ రెడ్డి, స్టాఫ్ సెక్రెటరీ పార్వతిబాయ్, ఉపాధ్యాయులు బి.వాసు, బి.దశరథ్, సుమలత, సమ్మక్క, స్వరూప, తిరుపతి, శ్రీమతి, మాన్య, మల్లు, బాలాజీ, సుజాత, కల్పన, సునీత, రాము, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం రాత్రి గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఏడవ తరగతి పూర్తిచేసుకుని వెళ్లే విద్యార్థుల తల్లులను ప్రత్యేకంగా సన్మానించడం ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్‌పై అవగాహన కల్పించేందుకు ప్రముఖ సైకాలజిస్ట్ డా. అడ్డిగ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ "సానుకూల పెంపకం యొక్క కళ అంశంపై మాట్లాడి, పిల్లలను ప్రేమతో, సానుకూల దృక్పథంతో పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర కీలకమని వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన ఆటలు, పాటలు అందరినీ అలరించాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తోగిటి జగదీశ్, ప్రిన్సిపాల్ దాసరి వరందాం మాట్లాడుతూ



నాణ్యమైన విద్యతో విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, దుంపాల మనోజ్ రెడ్డి, గోనె రవీందర్, ఎనుగంటి హరీష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా దేవతా ప్రతిష్ఠా మహోత్సవాలు ముగింపు

భీమారం, ప్రభాతవార్త:

మండలంలోని లింగంపేట గ్రామంలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ భక్తాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా సహిత నూతన శ్రీ మహాగణపతి, నందీశ్వర, శివలింగ, పార్వతీ, నాగదేవత, నవగ్రహ, దీపస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాలు గురువారం విజయవంతంగా ముగిశాయి. ఏప్రిల్ 21 నుంచి 23 వరకు నిర్వహించిన ఈ మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా సాగాయి. మొదటి రోజు గంగా సేకరణ, గోపూజ, గణపతిగౌరీ పూజలు, అంకురార్పణ, వాస్తు పూజలు, వివిధ హోమాలు నిర్వహించగా, సాయంత్రం విగ్రహాల ఊరేగింపు గ్రామంలో ఆకట్టుకుంది. రెండవ రోజు మహాస్నపనం, నవగ్రహ హోమం, ప్రధాన దేవతా హోమాలు నిర్వహించి, సాయంత్రం రుద్రహోమం, దేవీ హోమం, మన్యు హోమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మూడవ రోజు ఉదయం సుప్రభాతంతో కార్యక్రమాలు ప్రారంభమై, శుభముహూర్తంలో యంత్ర, విగ్రహ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాబలిహరణం, పూర్ణాహుతి, కలశమార్జన, అలంకరణ, మహామంగళహారతి కార్యక్రమాలు భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ మహోత్సవాలను వేదాచార్యులు, ఆగమ పండితులు, గ్రామ పురోహితులు వీరశైవ ఆగమోక్త విధానంలో నిర్వహించారు. ఈ



సందర్భంగా సీతారాముల కల్యాణానికి గ్రామ సర్పంచ్ సుప్రియ హరీష్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సుప్రియ హరీష్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు



దుగ్గొండి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు డిల్లీకి వెళ్లిందన్నారు. అనంతరం కూరపాటి సుశీల, సహస్రకు వెయ్యి రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఆటలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఆటలతో స్నేహ భావం పెరుగుతుందన్నారు. క్రీడలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. అనంతరం విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కే. అహ్మద్, పీడీ ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నెక్కొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, నూతన వివో బిల్డింగ్‌ల నిర్మాణ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహాన్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, కొనిజేటి భిక్షపతి, మాదటి శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్ ,అప్పలరావుపేట సర్పంచ్ ఉడుగుల అశోక్ ,పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్య, మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉపిల్లపాటి రాజు, బొల్లెబోయిన సురేష్, లావుడ్యా రమేష్, ఏఈ పంచాయతీరాజ్ రాజ్ కుమార్, ఏపీఎం కిరణ్ కుమార్, సీసీ మంజుల రవి, ఏకాంబరం, కాంతయ్య, మోహన్ బాబు, వివోఏలు సాగర్ సప్న, అధ్యక్షులు శకుంతల, రాధిక, అకౌంటెంట్ శ్వేత పాల్గొన్నారు.

# చౌడారం మోడల్‌స్కూల్‌లో ఫలితాల పంట..

## - వందశాతం ఉత్తీర్ణత

జనగామ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :



జనగామ మండలం చౌడారం పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు 2025-26 వార్షిక ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతతో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈసందర్భంగా ఆరోతరగతి విద్యార్థి వబ్బా తేజ 92శాతం(205 రోజులు) హాజరుతో రికార్డు సృష్టించి, ప్రిన్సిపాల్ సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు. తేజతో పాటు మెజారిటీ విద్యార్థులు భాషల్లో ఎ-గ్రేడ్లు సాధించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల కృషిని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా అభినందించారు.

## పెట్రోలింగ్‌లో పట్టుబడ్డ చోరీ ముఠా:

**ఆటో, రెండు బైకులు స్వాధీనం.**

**.రిమాండ్ కు తరలింపు సిఐ నవీన్**

**కమలాపూర్: ప్రభాత వార్త.**

కమలాపూర్: గురువారం ఉదయం 10 గంటల సమయంలో కమలాపూర్ ఎస్ఐ ఏ.మధు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కేజీబీవీ స్కూల్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారు. పోలీసు వాహనాన్ని చూడగానే వారు హడావుడిగా పారిపోయేందుకు ప్రయత్నించడంతో అప్రమత్తమైన ఎస్ఐ వెంటనే వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిని విచారించగా వారు వరంగల్ జిల్లా రంగసాయిపేట్‌కు చెందిన మద్దెల విక్రమ్ తండ్రి రెడ్డి, శంభునిపేట్‌కు చెందిన మహమ్మద్ అజీమ్ తండ్రి అంజాద్, ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వర్షం అనిల్ తండ్రి నాగరాజుగా గుర్తించారు. వీరు ముగ్గురు కలిసి ముఠాగా ఏర్పడి గత కొంతకాలంగా ఉమ్మడి వరంగల్, సిద్దిపేట జిల్లాల్లో వాహన దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న రెండు బైకుల్లో ఒకటి నిందితులకు చెందినదేనని, ఆ బైకుపైనే ముందుగా ఆయా ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి అనువైన వాహనాలను గుర్తించి, ఆ తర్వాత అదే బైకుపై



వెళ్లి దొంగతనాలకు పాల్పడేవారని పోలీసులు గుర్తించారు. గత వారం రోజుల క్రితం అంబాల గ్రామంలో ఒక ఆటోను దొంగతనం చేసిన ఈ ముఠా, ఆ తర్వాత సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం జక్కాపూర్ గ్రామంలో కూడా ఒక బుల్లెట్ బండిని ఎత్తుకెళ్లినట్లు అంగీకరించారు. నిందితుల నుండి ఒక ఆటో, రెండు బైకులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని సీఐ నవీన్ వెల్లడించారు. ప్రజలు తమ వాహనాలను భద్రమైన చోట పార్క్ చేయాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఎస్ఐ మధు సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్లే పెద్ద నేరాలు జరగకుండా అడ్డుకోగలిగామని స్థానికులు పోలీసులను అభినందించారు

## వంగర గ్రామం 8వ వార్డులో తీరిన తాగునీటి కష్టాలు

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 23(ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలం వంగర గ్రామ 8వ వార్డు ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. వేసవి కాలంలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తూ, అంబేద్కర్ భవనం వద్ద ఉన్న బోరు బావికి గ్రామ పంచాయతీ నిధులతో నూతన మోటార్ పంపును బిగించారు. గురువారం ఈ నూతన మోటార్‌ను అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు, 8వ వార్డు మెంబర్ గజ్జల సురేష్ ఘనంగా ప్రారంభించారు. మోటార్ ప్రారంభం అనంతరం గజ్జెల సురేష్ మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, ప్రజలు నీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అనవసరంగా నీటిని వృధా చేసి ఇతర నివాసితులకు ఇబ్బంది కలిగించవద్దని ఆయన కోరారు. ఎనిమిదవ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఏళ్ల తరబడి ఉన్న నీటి సమస్య తీరడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ



అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, వార్డు మెంబర్ సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కండె రమేష్, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి మాట్ల వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం నాయకులు కండె సంజీవ్, కండె చక్రపాణి, మంచాల శ్రీనివాస్, మాట్ల అశోక్, మెరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కండె శారద చక్రపాణి, వేముల సాధన, కడారి సరోజన, కడారి రణధీర్, మాట్ల ఎల్లయ్య, కనకం ప్రవీణ్, మంచి కట్ల సమ్మయ్యలతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది విక్రమ్, రమేష్, కుమారస్వామి, సమ్మయ్య, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం బాధాకరం

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి ఏప్రిల్ 23(ప్రభాతవార్త**

)రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి ఒక కార్మికుడి ప్రాణాల మీదకు తెచ్చిందని ఎల్కతుర్తి బి జె పి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఒక ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ నర్సంపేటలో



ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం అత్యంత బాధాకరం అన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సవ ఁయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను గాలికి వదిలి వేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు

## నర్సంపేట డిపో డ్రైవర్ ఆత్మహత్యా ప్రయత్నానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**టిజిఎస్ ఆర్టీసి జాక్ డిమాండ్**

**ఏప్రిల్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:గురువారం ఆర్టీసిలో సమ్మె రెండవ రోజుకు చేరుకున్న సందర్భంగా రవాణా శాఖ మంత్రి మరియు తెలంగాణ ప్రభుత్వం సమ్మె డిమాండ్లు పరిష్కరించడంలో అనుసరిస్తున్న విధానాల వలన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 3 ప్రధాన డిమాండ్లను పక్కకు పెట్టి మిగిలిన 29 డిమాండ్లను పరిష్కరించామని రవాణా మంత్రి చెప్పిన అబద్ధపు మాటల వలన కలత చెంది, మనోవేదనకు గురై, ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగే సమస్యలను పరిష్కరించడానికి మొండి వైఖరి అవలంబిస్తున్నందుకు తట్టుకోలేక క్షణికావేశంతో నర్సంపేట డిపోలో డ్రైవర్ గా పని చేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోగా 70 శాతం కాలిన గాయాలతో వరంగల్ లోని ఎం.జి.ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ దుర్ఘటన పట్ల జెఏసి తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 38 మంది ఆర్టీసి కార్మికులు ఆత్మబలిదానం చేసుకుంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతమంది ఆర్టీసి కార్మికులు బలిదానాలు చేసుకుంటే దిగివస్తుందో చెప్పాలని విమర్శించారు. ఇప్పటివరకు శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తున్న ఆర్టీసి కార్మిక వర్గంపై ఉక్కుపాదం మోపుతూ, డిపోలలో వేసుకున్న టెంట్లను పోలీసులతో కూల్చివేయించి అక్కడినుండి నిర్దాక్షి ణ్యంగా కార్మికులను తరిమి కొడుతున్నారని, ఇదేనా ప్రజాపాలన అని ముఖ్యమంత్రిని జెఏసి నాయకులు జెఏసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మోలానా, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, కత్తుల యాదయ్య, బి.యాదగిరి ప్రశ్నించారు. నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ కు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా, వెంటనే మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఆత్మహత్య సంఘటనకు ఆర్టీసి యాజమాన్యం మరియు ప్రభుత్వాలే బాధ్యత వహించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి స్పందించి సమ్మె డిమాండ్లను పరిష్కరించి, సమ్మెను విరమింపచేయాలని కోరుతూ, అన్ని డిపోలలో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని తొలగించి కార్మికులకు ప్రశాంత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికవర్గమంతా క్షణికావేశానికి లోను కాకుండా, ఎలాంటి అఘాయిత్యాలు చేసుకోవద్దని, ధైర్యంగా ఉండాలని, ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని, ఐకమత్యంతో మనమంతా కొట్లాడి మన డిమాండ్లను సాధించుకోవడానికి జెఏసి కృత నిశ్చయంతో ఉందని, మీరంతా జెఏసి పట్ల విశ్వాసంతో ఉండాలని కోరుతున్నామన్నారు. నేటి నుండి చేయబోవు కార్యాచరణ జాక్ ప్రకటించింది. ఏప్రిల్ 24 న అన్ని డిపోల ముందు మౌన ప్రదర్శనలు. 25 ఏప్రిల్ న అన్ని డిపోలలో వంటావార్పు. 26ఏప్రిల్ న అన్ని రీజియన్ లలో, జిల్లాలలో కార్మిక కవాత్. 27ఏప్రిల్ న తెలంగాణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మంత్రులకు, వినతిపత్రాలు సమర్పించుట. 28ఏప్రిల్ న మహిళ ఉద్యోగు లతో అన్ని డిపోలలో బతుకమ్మలతో నిరసన ప్రదర్శనలు. 29ఏప్రిల్ న అన్ని డిపోల ముందు అర్ధనగ్న ప్రదర్శనలు విజయ వంతంగా నిర్వహించాలని గురువారం జాయింట్ యాక్షన్ కమిటీ అత్యవసర సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అన్ని డిపోలకు చెందిన జాక్ నాయకులు పైన ఇవ్వబడిన ఉద్యమ కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ కోరడమైనది

## త్రాగు నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు.

**హసన్ పర్తి , ఏప్రిల్ 23, ప్రభాతవార్త.**



రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ పోతారాజు కాలనీలో గత కొన్ని రోజులుగా త్రాగునీరు రాకపోవడంతో గురువారం కాలనీ మహిళలు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. పోతరాజు కాలనీ లోని ప్రజలు త్రాగు నీటికి ఎంతో ఇబ్బంది పడుతున్నామంటూ స్థానిక కార్పొరేటర్ కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని, అందుచేతనే ఈరోజు తమ బాధను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. గత కొంత కాలంగా మిషన్ భగీరత నీళ్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని సంబంధిత అధికారులకు సమాచారం అందించిన స్పందించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు..నాగరానికి కూత వేటు దూరంలో ఉన్న 66వ డివిజన్ సరైన డ్రైనేజీ లేక , పారిశుధ్యం పేరుకుపోయి, దోమలతో రోగాల బారిన పడుతున్నప్పటికీ ఏ ప్రజా ప్రతినిధి తమ వసతులను కల్పించలేదని తెలిపారు .. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఈ సమస్యను తీవ్రంగా పరిగణించే అధికారులతో మాట్లాడి డివిజన్ సమస్యలను తీర్చాలని లేని సమక్షంలో జాతీయ రహదారిని నిర్బంధించి తమ ఆవేదనను తెలపడం జరుగుతుందని కాలనీ మహిళలు హెచ్చరించారు

## 53వ డివిజన్ ఇంచార్జిగా బో డ యుగంధర్

**హసన్ పర్తి, ఏప్రిల్ 23, ప్రభాత వార్త.**



66వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బోడ యుగంధర్ ను 53వ డివిజన్ ఇన్చార్జిగా నియమించినట్లు బి ఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్భాస్కర్ తెలిపాడు. టిఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి ఎంతో పాటుపడిన యుగంధర్ రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా యుగంధర్ తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్,, ఆరూరి రమేష్, 66 వ డివిజన్ పాపిశెట్టి శ్రీధర్, ఇతర నాయకులకు, స్థానిక ముఖ్య కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపాడు

## అసలే మూల మలుపు మొక్కజొన్న ఆరబోస్తే ఎలా

**ఆత్మకూరు ప్రభాత వార్త ఏప్రిల్ 23**



రోడ్లపై దాన్యం ఆరా పోస్తే ప్రమాదం అని తెలిసినా కూడా కొందరు రైతులు నిరక్ష ్యంగా రోడ్లపైనే మొక్క జొన్నలు ఆరబోస్తున్నారు. ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామంలో కామారం వెళ్లే రోడ్డు మూలమలుపులో మొక్కజొన్నలు రైతులు అరబోస్తు రోడ్డును కల్లాలుగా వాడుకుంటున్నారు. అటుగా వెళుతున్న వాహనదారులు మూలమలుపులో ఆరబోసిన మొక్కజొన్నల పై నుంచి వాహనం వెళ్తే జారిపడి పట్టు తప్పి ప్రమాదానికి గురి కావడం ఖాయం అని అంటున్నారు. రోడ్డుపై ఆరబోసిన ధాన్యం పైనా సాయంత్రం నల్లటి పాలిథిన్ కవర్ కప్పడంతో అది రోడ్డు మాదిరి కనిపించి ప్రమాదాలు జరుగుతున్నా యనీ వాహనదారులు తెలిపారు. సంబంధిత అధికారులు, పోలీసు లు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి

**పెద్దవూర, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

ధన్వి కన్వెన్షన్ హాల్, సాగర్ రోడ్, కొండమల్లేపల్లి నందు మండల పరిధిలోని బట్టుగూడెం వాస్తవ్యులు అయినటువంటి నక్కల విజయేందర్ రెడ్డి లత ఆహ్వానం మేరకు నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్స వంలో పాల్గొని నిఖిల్ రెడ్డి, వర్షిత్ రెడ్డిలను బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో నక్కల రామాంజిరెడ్డి, నక్కల నాగిరెడ్డి, తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, నెల్లికల్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల్లో వ్యతిరేఖత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి గురువారం విచ్చేసిన నాయకులపై కాంగ్రెస్ పార్టీ సొంత కార్యకర్తలే అసహనం వ్యక్తం చేశారు.గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం,ప్రధానకార్యదర్శి అన్నాడి సంపత్ రెడ్డి లు కొనుగోలు కేంద్ర ప్రారంభం కోసం వచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త ఐరెడ్డి మహేందర్ రెడ్డి ని ప్రశ్నించారు.కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని వాపోయారు.పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేస్తే మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో లేని, కొత్తగావచ్చిన వారిని ఆదరిస్తూ వారికే ప్రాముఖ్యతనిస్తూ పార్టీ గెలుపు కోసం సొంత పెట్రోల్,ఖర్చులతో గ్రామాలు తిరిగి పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారికీ దక్కే గౌరవం ఇదేనా అన్నారు.భజనపరులకు సమాచారం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

## విద్యార్థులు సామాజిక సేవను అలవాటు చేసుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ సూచించారు.పాఠశాలలో గురువారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ దీక్ష స్వీకార కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు.స్కౌట్ మాస్టర్స్ ఠాగూర్,గైడ్ కెప్టెన్ జిష సమక్షంలో 16 మంది స్కౌట్స్ 16 మంది గైడ్స్ దీక్ష స్వీకారం చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ,పర్యావరణ పరిరక్షణ,సమాజ సేవ పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వంతడుపుల గ్రామ పరిధిలోగల తెనుగువానిపల్లికి చెందిన కీసరి దీపక్ పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు జరిగినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ గురువారం తెలిపారు.పిర్యాదురాలు అలుక మోనిక కిరాణా దుకాణం వద్ద బీరు సీసాతో వచ్చి సిగరేటు ఉద్దెర ఇవ్వలేదని మోనికను ఆమె భర్త అరవింద్ ను నెట్టి వేసి భూతులు తిట్టడముతో పాటు కులం పేరుతో దూశించినందుకు కీసర దీపక్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు

## చలివేంద్రం ప్రారంభం

ముస్తాబాద్ ప్రభాత వార్త

నామాపూర్ గ్రామములో చిట్టబోయిన లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు చిట్టబోయినదేవేందర్,కిషన్,మనోహర్ లు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా గ్రామసర్పంచ్ మాదాసు అనిల్ గురువారం చలివేంద్రాన్నిప్రారంభించారు.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ తాడేపల్లి కొమురయ్య,వార్డు సభ్యులు షఫీ,వకిల్,అశోక్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, రామీరెడ్డి,జూకంటి సుధాకర్ రావు,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సాయం అందజేసిన మాజీ కౌన్సిలర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: సిరిసిల్ల పట్టణంలో ఈదర గాలుల బీభత్సానికి 17 వ వార్డు గాంధీనగర్ మార్కెట్ రోడ్ లో గల నాలుగు అంతస్తుల భవనం పై గోడ కూలి పక్కన ఉన్న రేకుల ఇంటి పైన పడడంతో ఇంటిలో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఇద్దరు అమ్మాయిల పరిస్థితి తీవ్రంగా ఉండడంతో వారిని కరీంనగర్ కి తరలించారు . మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ఏరియా ఆస్పత్రికి వెళ్లి గాయాలపాలైన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## 100 పడకల ఆసుపత్రికి భూమి సర్వే పూర్తి

వర్ధన్నపేట/ఏప్రిల్ 23 ప్రభాత వార్త



వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు పడ్డాయి. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు నేడు భూ సర్వే నిర్వహించారు. వర్ధన్నపేట సర్వేయర్ గీత, జీపీవో రమేష్ బృందం నిర్వహించిన సర్వేలో 7.9 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే స్థానికులకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, కమ్లి కీమా నాయక్, వాణి కుమారస్వామి, ఈగ దామోదర్, నందిపాక భాస్కర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రైవర్ శంకర్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

వరంగల్ సిటీ ఏప్రిల్23 ప్రభాతవార్త



నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే లు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపునేని నరేందర్,చల్లా ధర్మారెడ్డి లు అన్నారు.అర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె లో ఘోర సంఘటన చోటు చేసుకుంది. నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి ప్రస్తుతం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే లు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్,చల్లా ధర్మారెడ్డి లు ఆందోళన వ్యక్తం చేశారు.ఎంజీఎం లో ఉన్న శంకర్ ను పలువురు నాయకుల తో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్యులను కలిసి శంకర్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలియజేయడంతో వారు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పై వారు ధ్వజమెత్తారు.అర్టీసి కార్మికుల సమస్యలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.శంకర్ గౌడ్ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షి ంచారు.అలాగే ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.వారి తో పలువురు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

మాడుగులపల్లి, ఏప్రిల్ 23ప్రభాతవార్త ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు నిర్వహించిన పోషణ మాసం, కార్యక్రమం లో భాగంగా గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమం లో చిన్నారులకు, భాలింతలకు,గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి తీసుకోవాల్సిన పోషక ఆహారం, తగు జాగ్రత్తలపై, స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్, ఏస్ ఐ క్రిష్ణయ్య లతో కలసి అవహగాహన కల్పించిన సీడీపీఓ చంద్రకళ. ఈ కార్యక్రమంలో, పంచాయతీ సెక్రటరీ ఖాసీం,రెవిన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమ్యశ్రీ, అంగన్వాడీ సూపర్ వైజర్ లక్షి ్మ, నాగమని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నాయకులు

## వర్ధన్నపేట లో త్వరితగతిన కాంటాలు పూర్తి చెయ్యాలి

వర్ధన్నపేట/ఏప్రిల్ 23 ప్రభాత వార్త

రైతుల సంక్షేమమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు గురువారం వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

**కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

వర్ధన్నపేట మండలంలోని చెన్నారం, రామోజీ కుమ్మరిగూడెం, ల్యాబర్తి, బండౌతాపురం, మరియు రామవరం గ్రామాల్లో ఈ కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మార్కెట్ డి.పి.ఎం దాసు, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజి రెడ్డి , పోశాల వెంకన్న గౌడ్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను రైతులకు సూచనలను అందించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సంబంధిత అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. ఒకవేళ అధికారుల నిరక్ష ్యం ఉన్నా లేదా రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైనా వెంటనే ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకురావాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కార్ రైతే రాజు కావాలనే లక్ష ్యంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం రమణాచారి, సి.సి అనిత, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రమిల దేవి, చెన్నారం సర్పంచ్ సింధం లలిత లక్షీ ్మనారాయణ, ల్యాబర్తి ఉప సర్పంచ్ గంగా రాజు, ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముళ్ళ భాస్కర్, రామోజీ కుమ్మరిగూడెం సర్పంచ్ భూక్యా సుశీల శంకర్, రామవరం సర్పంచ్ మీనా, భూక్యా మల్లు నాయక్, ఉప సర్పంచ్ భూక్యా తిరుపతి, బర్ల సహదేవ్, బర్ల సతీష్, కర్ర ప్రశాంత్ రెడ్డి, గజ్జెల సోమ నర్సయ్య, ఎండీ జే లిల్ మరియు పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం..

పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని పిలుపు..



**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ అధ్యక్షతన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూకేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులు, రైతు బంధు వంటి పథకాల ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చారని గుర్తు చేశారు..ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు పైన అనేక ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు చెంపపెట్టు లాగా మారిందన్నారు... అబద్దం తొందరగా ప్రచారం అయినా కూడా నిజం నిలకడ మీద తెలుస్తుంది అనడానికి కోర్టు తీర్పే నిదర్శనం అన్నారు కేసీఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసే దాకా కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలన్నారు... ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మున్సిపల్ కౌన్సిలర్స్ ,మండల మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ మేకల సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ ,మాజీ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్ మరియు బిఆర్ఎస్ పార్టీ పట్టణ వార్డ్ అధ్యక్షులు మరియు బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు..

# అకాల వర్షాల వల్ల నేల రాలిన వడ్లు

పరామర్శించిన బీజేపీ ప్రతినిధి బృందం.

నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం

చెల్లించాలని డిమాండ్.

**దేవరకొండ, ఏప్రిల్ 23,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలోని పర్వత రావు చెరువు వెనకాల 1500 ఎకరాల వరి సాగు ధాన్యాన్ని పండించిన రైతులను పరామర్శించిన బీజేపీ ప్రతినిధి బృందం.రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వారికి ధైర్యం చెప్పింది.ఈ సందర్భంగా బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ మాట్లాడుతూ, అకాల వర్షాల వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు చాలా బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం ప్రకటించాలని, రైతులకు సరైన మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తక్షణ సహాయం అందించాలన్నారు. రైతుల సంక్షేమం కోసం బీజేపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని హామీ ఇచ్చారు. రైతులు ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, రూరల్ మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్, బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు సముద్రాల సహదేవ్, చిలక రాజు బిక్కు, ఉపాధ్యక్షులు కాసుల శంకరయ్య, చండీశ్వర్ ,రెడ్డి శంకర్ గంజి హరి,చిత్రం ఉదయ్, అప్పం అజయ్ ,జూలూరు శ్రీను, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.

**దేవరకొండ, ఏప్రిల్ 23,ప్రభాత వార్త :** దేవరకొండ మండలంలోని రత్య తండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఇంటి యజమానికి శుభా కాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించ డమే ఇందిరమ్మ ఇల్ల పథకం లక్ష్యమని తెలిపారు.ప్రతి కుటుంబానికి ఇల్లు పెద్ద ఆస్తి అని ఇలాంటి పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లబ్ధి దారులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లంకుంటలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం..

రసాయనాల వినియోగం తగ్గించాలి..

ఎన్ ఏం ఎన్ ఎఫ్ (విలీవినీ)కిట్ల పంపిణీ..

మండల వ్యవసాయ అధికారి శ్రీజ



**మల్హర్ రావు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** మండలంలోని వల్లంకుంట గ్రామం లో గురువారం ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు)పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీజ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి అనూష , షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మాణి కుమార్ లు మాట్లాడుతూ రైతు సోదరులు విషపూరిత రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. తద్వారా భూసారం, వాతావరణ సమ తుల్యత మెరుగుపడి మానవ జీవన విధానం వృద్ధి చెందుతుందని తెలిపారు. వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల నేల సారవంతం తగ్గిపోవడం,పంటల నాణ్యత దెబ్బతినడం, రైతుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని వివరించారు.ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని పేర్కొంటూ, రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని సూచించారు.శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను సవివరంగా వివరించారు.ఈ పద్ధతులు పంటలను పురుగుల నుండి రక్షించడంతో పాటు నేలలో సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదపడతాయని, దీని ద్వారా పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు.తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు పొందే విధంగా ప్రకృతి వ్యవసాయం రైతులకు ఉపయుక్తమని స్పష్టం చేశారు.కృషి సఖులకు ప్రత్యేక సూచనలు అందిస్తూ, గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో వారు ముఖ్య పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. రైతులు పరస్పరం అనుభవాలు పంచుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో కరపత్రం, టోపీ, నోట్‌ప్యాడ్, పెన్, గుర్తింపు కార్డు, క్యాలెండర్, జ్యూట్ బ్యాగ్ ఉన్నాయి. ఈ కిట్లు రైతులకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ప్రకృతి వ్యవసాయం పై చైతన్యం పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో సేంద్రియ సాగును విస్తృతంగా ప్రోత్సహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వల్లెం కుంట సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** గణపురం మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, అధికారులకు ఎమ్మెల్యే కీలక ఆదేశాలు చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. గురువారం గణపురం మండలంలోని జంగుపల్లి, బస్వరాజపల్లి, ధర్మారావు పేట, నగరంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు న్యాయమైన మద్దతు ధర లభిస్తుందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ధాన్యం విక్రయించిన రైతులకు తక్షణమే నగదు చెల్లింపులు జరిగేలా చూడటంతో పాటు, రవాణా సౌకర్యాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సజావుగా సాగాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తూకంలో తేడాలు రాకుండా, అకారణంగా కోతలు విధించకుండా జాగ్రత్త వహించాలని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన నీడ, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గతి లేని పుట్ట మధు మతి తప్పిన మాటలను ఖండిస్తున్నాము..

సీఎం రేవంత్ సభ విజయంపై కన్ను కుట్టిన పుట్ట మధు, చల్ల నారాయణల మాటలకు కాంగ్రెస్ నాయకుల తీవ్ర ఖండ



**కాటారం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** కాటారం మండల కేంద్రం అయ్యప్ప టెంపుల్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పుట్ట మధు, చల్ల నారాయణ రెడ్డిల వైఖరిని తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి సభ భారీ స్థాయిలో విజయవంతం కావడంపై కన్ను కుట్టుకుని, సీఎం రేవంత్ రెడ్డి, అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు, అమర్యాద మాటలు మాట్లాడుతున్నారని నాయకులు కార్పొరేట్ చేశారు. ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన కెసీఆర్ల దూషస్థితి: అధికార కాంగ్రెస్‌పై అర్థరహిత ఆరోపణలు మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, నిన్నటి రోజు పుట్ట మధు, చల్ల నారాయణలు చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించారు. పరిపాలన చేయకుండా ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన కెసీఆర్, పుట్ట మధు, నారాయణ రెడ్డిలు అధికార కాంగ్రెస్‌పై అర్ధరహిత ఆరోపణలు చేస్తూ అబాస్త్రవాదుల్లా పాతుకుంటున్నారని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమంపై దృష్టి కోట్లాది రూపాయల నిధులతో రైతు, మహిళా, విద్యార్థి, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమ ధ్యేయంగా కొనసాగుతున్న రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని నాయకులు అన్నారు. పుట్ట మధు వైఖరి మార్చుకోకపోతే ప్రజల చేతిలో మరోసారి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. మంథని ప్రజల ఆశీర్వాదం ఓర్వలేనిది వరుసగా మంథని ప్రజలు ఆశీర్వదిస్తుంటే ఓర్వలేని పుట్ట మధు రాజకీయ సన్యాసం పుచ్చుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఎంసి చైర్ పర్సన్ పంతకాని తిర్మలసమ్మయ్య,కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తిరెడ్డి..

టేకుమట్ల ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

టేకుమట్ల మండలంలోని బోర్నపల్లి గ్రామంలో శివకృష్ణ, మన శ్రీ వివాహానికి హాజరైన. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి. ఈ సందర్భంగా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన దంపతులకు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందం, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాహిద్ గలీఫ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

